## తొమ్మిదేళ్లుగా కడుతున్న బ్రిడ్జి...
## ముచ్చటగా మూడోసారి కూలింది...

మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు ప్రభుత్వం దీనిపై రూ.1717 కోట్లు వెచ్చించింది. ఇప్పటికే రెండు సార్లు కూలిన ఈ బ్రిడ్జి శనివారం మరోమారు కూలిపోయింది. నిర్మాణంలో ఉండగానే ఇన్నిసార్లు కూలిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యాక ఎన్నిరోజులు నిలుస్తుందని ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని భాగల్పూర్ జిల్లాలో సుల్తాన్ గంజ్ – అగువాని గంగా నది రూట్ లో ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది నాలుగు లేన్లతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి తొమ్మిదేళ్లు గడిచినా పూర్తికాకపోవడంతో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు కట్టిన వాటిలో రెండు పిల్లర్లు కూడా కూలిపోవడంపై నిపుణులు మండిపడుతున్నారు. కాగా, ఖగరియా జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై స్పందిస్తూ.. వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే విమర్శలపై పాట్నా హైకోర్టు స్పందించి, నిర్మాణ పనులపై స్టే ఇచ్చిందన్నారు. ఇప్పటికే పూర్తయిన భాగాన్ని కూడా కూల్చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించిందని చెప్పారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా వంతెన కూల్చివేత పనులు చేపట్టారని వివరించారు. ఖగరియా, భాగల్పూర్ జిల్లాలను కలుపుతూ గంగా నదిపై నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి కాంట్రాక్టును ఎస్పీ సింగ్లా కంపెనీ దక్కించుకుంది. 2014 లో నిర్మాణ పనులు చేపట్టింది. నిర్మాణం పూర్తిచేయడానికి ప్రభుత్వం విధించిన గడువును ఎనిమిదిసార్లు పొడిగించింది. 2022 లో వచ్చిన తుపాను కారణంగా నిర్మాణం దెబ్బతింది. ఆ తర్వాత కూడా బ్రిడ్జి కూలిపోవడంతో నాణ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.

## బంగ్లాదేశ్ హింసాకాండలో
## 650 మంది మృతి.. ఐక్యరాజ్య సమితి నివేదిక..!

మొదటి పేజి తరువాయి

దాదాపు 650 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయంలో ఓ నివేదిక పేర్కొంది. జ్యుడీషియల్ కస్టడీలో హింసా, అరెస్టులు, మరణాలకు సంబంధించిన ఘటనలపై పారదర్శకంగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది. ఈ మేరకు హింసపై పది పేజీల నివేదికను సిద్ధం చేసింది. ఐరాస ఈ నివేదికను శుక్రవారం జెనీవాలో ఈ నివేదికను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. జూలై 16 నుంచి ఆగస్టు 4 మధ్య జరిగిన హింసలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో ఈ నెల 5-6 మధ్య జరిగిన హింసలో 250 మంది దుర్మరణం చెందారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేయాల్సి వచ్చింది. మీడియా నివేదికలు, పలు సంస్థలు జూలై నుంచి ఆగస్టు వరకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన హింసల్లో 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా పేర్కొన్నాయని నివేదిక తెలిపింది.నివేదిక ప్రకారం మృతుల్లో నిరసనకారులతో పాటు పాత్రికేయులు, వివిధ దళాల భద్రతా సిబ్బంది సైతం ఉన్నారు. హింసాకాండలో వేలాది మంది గాయపడ్డారు. కర్ఫ్యూ నేపథ్యంలో సమాచారాన్ని సేకరించేందుకు వారు సైతం ఇబ్బందులుపడ్డారని.. ఇంకా మరణాలు సైతం ఎక్కువగా ఉండవచ్చని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవానికి బంగ్లాదేశ్‌లో జూన్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఇచ్చిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే, నిరసన సమయంలో భద్రతా బలగాలు సైతం మానవ హక్కులను ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఆందోళనకారుల పట్ల భద్రతా బలగాలు కఠినంగా వ్యవహరించాయని.. దాంతోనే పరిస్థితి మరింత దిగజారిందని నివేదిక తెలిపింది. మైనారిటీలపై దోపిడీలు, విధ్వంసం, ఆస్తులకు నిప్పుపెట్టడం ఘటనలు సైతం జరిగాయని నివేదిక చెప్పింది. దాంతో పాటు అవామీ లీగ్ కార్యకర్తలుచ నాయకులపై సైతం దాడి చేశారని.. బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించాల్సి ఉందని నివేదిక తెలిపింది.

## హత్యాచార ఘటనపై వైద్యుల నిరసన..
## దేశ వ్యాప్తంగా నిలిచిన వైద్య సేవలు

ఢిల్లీ: కోల్‌కతా లోని ఆర్‌జీ కార్ దవాఖానలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఘటనను నిరసిస్తూ గత ఎనిమిది రోజులుగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. విధులను బహిష్కరించి బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇవాళ 24 గంటల పాటు వైద్యులు సమ్మెకు దిగారు. కోల్‌కతా సహా ఢిల్లీ, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్ సహా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు 24 గంటల పాటు సమ్మెకు దిగారు. వైద్యుల నిరసనతో ఇవాళ ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకూ 24 గంటల పాటూ వైద్య సేవలు అందుబాటులో ఉండవు. ట్ పేషెంట్ సేవలు, ఎంచుకున్న శస్త్రచికిత్స సేవలూ ఉండవు. అత్యవసర వైద్య సేవలు మాత్రం కొనసాగనున్నాయి. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కేంద్ర ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్లు ఉంచింది. ఎయిర్‌పోర్టుల మాదిరిగా దేశవ్యాప్తంగా ఉన్న దవాఖానలను కూడా 'సేఫ్ జోన్లు'గా ప్రకటించాలని ఐఎంఏ చీఫ్ డాక్టర్ ఆర్‌వీ అశోకన్ డిమాండ్ చేశారు. వైద్యులు, సిబ్బందిపై దాడుల కట్టడికి కఠిన చట్టం తీసుకురావాలన్నారు. బాధితురాలి కుటుంబానికి గౌరవప్రదమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్యుల పని గంటలు, పని పరిస్థితులపై ఐఎంఏ మరో డిమాండ్ చేసింది. హత్యాచారానికి గురైన బాధితురాలు వరుసగా 36 గంటల పాటు డ్యూటీలో ఉన్నారని, ఇది సరైనదేనా? అని ప్రశ్నించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి
## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి: ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే తప్పకుండా వారికి మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పారు. ఇక జగన్ ప్రతిపక్ష హోదాపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పీకర్ తెలియజేశారు. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## ఆగస్టు 15 లోగా
## రుణమాఫీ ఎక్కడ చేశారు?

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు లెక్కలు చూస్తే కేవలం 22 లక్షల మంది రైతులకు, రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి గతంలో హరీశ్ రావుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య ఛాలెంజ్ ల పర్వం కొనసాగిన విషయం తెలిసిందే. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీది బోగస్ హామీ అని, ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే ఆగస్టు 15న రూ.2 లక్షల వరకున్న రైతుల రుణాలను మాఫీ చేస్తున్నట్లు వైరా సభావేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలో హరీశ్ రావును కించపరిచేలా పోస్టులు పెడుతున్నారు. దీనిపై శనివారం హరీశ్ రావు స్పందించారు. రైతు రుణమాఫీకి సంబంధించి తన సవాలు గురించి మాట్లాడేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

రుణమాఫీ పాక్షికమే..

రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి బూటకపు మాటలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఓ మాట, ఇప్పుడొక మాట అన్నట్లుగా మాటలతో పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో సంపూర్ణ రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్నారు. అయితే, ప్రభుత్వం రుణమాఫీ పూర్తిగా చేయలేదని, పాక్షికంగా మాత్రమే చేసిందని తెలిపారు. రుణమాఫీ లెక్కల విషయానికి వస్తే కాంగ్రెస్ నేతలు, రేవంత్ రెడ్డి చెప్పిన మాటల ఆధారంగానే మాఫీ లెక్కలు పరిశీలించవచ్చని చెప్పారు. రేవంత్ రెడ్డి వివిధ సందర్భాలలో మాట్లాడిన మాటలను వినిపిస్తూ రుణమాఫీ ఎక్కడ పూర్తయిందో చెప్పాలని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోలో రూ.40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. దీనికి సంబంధించిన పేపర్లను హరీశ్ రావు మీడియాకు చూపించారు. ప్రభుత్వంలోకి వచ్చాక రైతు రుణమాఫీపై కేబినెట్ మీటింగ్ తర్వాత ఈ మొత్తం నిధులు రూ.31 వేల కోట్లకు తగ్గించారని గుర్తుచేశారు. రుణమాఫీ అమలుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని హరీశ్ రావు చెప్పారు. దీనిపై తాను అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తుచేశారు. "ఎన్నికల మేనిఫెస్టోలో 40 వేల కోట్లని అన్నారు.. కేబినెట్ సమావేశంలో 31 వేల కోట్లు చెప్పారు, బడ్జెట్ లో 26 వేల కోట్లు కేటాయించారు. ఈ నిధులు ఎక్కడ సరిపోతాయి? ఎవరికి ఎగవెడతరు?" అని ప్రశ్నించినట్లు చెప్పారు. వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన తర్వాత నిజంగానే రుణమాఫీ పూర్తిచేశారేమోననే ఆశతో లెక్కలు చూశామని హరీశ్ రావు చెప్పారు. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు గుర్తించామని హరీశ్ రావు చెప్పారు. రుణమాఫీ పూర్తిచేయకుండా తనను రాజీనామా చేయమనడం కాదు.. రైతు రుణమాఫీ పాక్షికంగానే చేసినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని, నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# పిఠాపురం కాదు మెగా పురం...పవన్ ప్లాన్ అదేనా ?

మొదటి పేజి తరువాయి

తాను అందరి వాడిని అని అనుకున్నానని చెప్పేవారు. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదు అని ఆయన మధనపడేవాడు. అయితే ఇపుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అని చెప్పుకోవాలి. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. అది కూడా పవన్ అంటే ఎంతో ఇష్టం తో కూడిన అభిమాన జనం నీరాజనం పడుతోంది. పవన్ కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకునన ప్రయోగాత్మకంగా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. ఇక పవన్ పిఠాపురంలో సొంత ఇల్లు నిర్మించుకుంటున్నారు. పవన్ సోదరుడు నాగబాబు తమ్ముడు నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా లేకున్నా నాగబాబు మాత్రం జనసైనికులకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు లభించిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటాను అని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవడానికి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక బ్రహ్మాండమైన వార్త



ఒకటి బయటకు వచ్చింది. అదేంటి అంటే ట్రిపుల్ ఆర్ తో గ్లోబల్ స్టార్ గా మారిన రామ్ చరణ్ పిఠాపురానికి గట్టి మేలు తలపెడుతున్నారు. అపోలో ఆసుపత్రిని అక్కడ భారీ ఎత్తున నిర్మించాలని చూస్తున్నారు. దీని కోసం అవసరమైన భూమిని తీసుకోవాలని అనుకుంటున్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగితే ఒక్క పిఠాపురానికే కాదు చుట్టు పక్కన ప్రాంతాలకు వైద్య పరంగా ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు.

రామ్ చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యానికి చెందిన వ్యక్తి కావడంతో పిఠాపురాన్ని వారు ఎంచుకుని తొందర్లోనే తమ ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక మెగా హీరోలు పెద్ద ఎత్తున ఉన్నారు. వారంతా కూడా తమకు తోచిన తీరున పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమాని పిఠాపురంలోని భూములకు ధరలు పెరిగాయి. చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పవన్ కోసమే అక్కడ భూములు కొనుగోలు చేస్తూ తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. అదేంటి అంటే మెగాస్టార్ చిరంజీవి కొత్త మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారు అని అంటున్నారు. మొత్తానికి ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు ఉంటే పిఠాపురాన్ని వాటిలో ఒకటి కాకుండా వేరే లెవెల్ కి తీసుకుని వెళ్తాను అని పవన్ ఎన్నికల్లో చెప్పినట్లుగా చేస్తున్నారు అని అంటున్నారు. పిఠాపురం కాదు అది మెగా పురం పవన్ కి అది ఇక మీదట శాశ్వత నియోజకవర్గం అని అంటున్నారు. పవన్ తన రాజకీయ జీవితంలో కొనసాగినన్నాళ్ళూ పిఠాపురం నుంచే పోటీ చేస్తారు అని కూడా అంటున్నారు. సో పిఠాపురం రూపు రేఖలు మారుతున్నాయన్న మాట.

# ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

మొదటి పేజి తరువాయి

గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేక రించి కలెక్టర్లకు అందజేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వంకుట్ల తారకరామారావు అన్నారు. కేటీఆర్ శనివారం మీడియా తో చిట్‌చాట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అది కారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డిలాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక మీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది.. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు.

రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..

రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని.. రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిందని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని.. వివరాలను కలెక్టర్లకు అందజేస్తామని.. ఆ




తర్వాత ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలుపెడుతామని.. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రతి మంత్రి నియోజక వర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామన్నారు. మా కాల్ సెంటర్‌కి దాదాపు 1.20లక్షల ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఒక ప్రొఫార్మా తయారు చేసి.. దాని ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కానీ బాధ్యతలు తీసుకుంటారన్నారు.

**ఆందోళనలో రైతులు**

గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి ఈ సమాచారాన్ని నేరుగా సేకరిస్తాయన్నారు. కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని.. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాని నుంచి దృష్టి మళ్లించేలా అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలను కాంగ్రెస్ చేస్తుందని విమర్శించారు. సీఎం వందశాతం రుణమాఫీ పూర్తి అయిందని చెబుతుంటే.. ప్రభుత్వం రుణమాఫీ కానీ వాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు పెట్టడం డొల్ల వైఖరికి నిదర్శనమన్నారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయించడం దేనికి నిదర్శనమని నిలదీశారు. కేసీఆర్ గవర్నమెంట్ ఉన్న సమయంలో ఫాక్స్ కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం కారణంగా ఫాక్స్ కాన్ ఏమైనా వెనక్కి వెళ్లిపోయిందా..? 40వేలతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ని బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంబడులపైన, విస్తరణపై ప్రభుత్వం నిజనిజాలను బయటపెట్టాలని? లేదా ? సీఎం చెప్పాలన్నారు. సీఎం, రాష్ట్రస్థ చెప్పటం దేనికి నిదర్శనం నిలదీశారు. ఫాక్స్ కాన్ పెట్టు ప్రభుత్వం.. తదుపరి విస్తరణను ఫాక్స్ కాన్ సంస్థ చేస్తుందా మాట్లాడిన మాటలు, చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే ఫాక్స్ కాన్ కంపెనీ బెంగళూరుకి పోయిందా ? అనిపిస్తుందన్నారు.

# కడప కాళ్ళ కిందకు నీళ్ళు...జగన్ ఏం చేయబోతున్నారు ?

మొదటి పేజి తరువాయి

పూర్వకాలం రాజులు ఒక్కో దుర్గం జయించినట్లుగా ఏపీలో టీడీపీ కూటమి వైసీపీ ఆధీనంలో ఉన్న ఒక్కో మునిసిపాలిటీని జిల్లా పరిషత్తులను ఒక వ్యూహం ప్రకారం లాగేసు కుంటోంది. అలాగే మునిసి పాలిటీలను కార్పోరేషన్లను కూడా గట్టిగానే టార్గెట్ చేస్తోంది. అవన్నీ తెచ్చి తన ఖాతాలో వేసుకుంటోంది. ఏపీలో టాప్ టూ బాటమ్ కూటమి మాత్రమే కనిపించాలని వైసీపీని ఆనవాళ్ళు లేకుండా చేయాలని కూటమి పంతం పట్టినట్లుగా ఉంది. కూటమి చేతిలో అధికారం ఉండడంతో పాచికలు అన్నీ పారుతున్నాయి. అలా కూటమి పెద్దలు కడప మీద కన్నేశారు. కడప జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటే వైసీపీ అధినేత జగన్ కి గట్టి దెబ్బ పడుతుందని ఆలోచిస్తున్నారు. ఈ పరిణామంతో వైసీపీ అధినాయకత్వం అలెర్ట్ అయింది. కడప జిల్లా పరిషత్తుకు చెందిన జెడ్పీటీసీలను మొత్తం రమ్మంటూ హై కమాండ్ నుంచి పిలుపు వెళ్ళింది వారిని అందరికీ ఈ నెల 21న జగన్ తాడేపల్లిలోని తమ పార్టీ ఆఫీసులో కలవబోతున్నారు. వారితో కీలక సమావేశాన్ని నిర్వహించబోతున్నారు. ఈ సమావేశం ద్వారా వారికి దిశానిర్దేశం చేయనున్నారు. కడప జెడ్పీ పీఠం చేజారకుండా జగన్ తమ పార్టీ




వారిని కట్టడి చేయనున్నారు అని అంటున్నారు. కడప జెడ్పీలో మొత్తం 50 జెడ్పీటీసీ పదవులు ఉన్నాయి. ఇందులో రెండు ఖాళీలు ఉంటే మిగిలిన 48 జెడ్పీటీసీలలో 47 మంది వైసీపీకి చెందినవారే ఉన్నారు. ఇక సార్వత్రిక ఎన్నికలకు ముందు అయిదుగురు జడ్పీటీసీలు టీడీపీలో చేరారు. అలాగే ఒక జెడ్పీటీసీ బీజేపీలో చేరారు.అంటే ఇపుడు కడప జెడ్పీలో వైసీపీ బలం 41కి పడిపోయింది అన్న మాట. మెజారిటీ ఉండాలంటే 25 మంది ఉండాలి. కూటమికి ఏడుగురు ఉన్నారు. మిగిలిన వారి కోసం వల వేస్తున్నారు. అలా ఆపరేషన్ ఆకర్ష్ ని స్టార్ట్ చేశారు. దాంతో ఉలిక్కిపడిన వైసీపీ హై కమాండ్ కడప కోటను నిలబెట్టుకునేందుకు ఈ కీలక మీటింగ్ ఏర్పాటు చేసింది. ఈ సమావేశం తరువాత వైసీపీ వ్యూహం ఏమిటి అన్నది బయటకు వస్తుంది. ఇదిలా ఉంటే ఏపీలో గత రెండు నెలలుగా వైసీపీ నుంచి స్థానిక ప్రజా ప్రతినిధులు టీడీపీ కూటమిలో చేరుతున్నారు. వారిని అప్పట్లోనే పిలిచి ఇలాంటి మీటింగులు ఏర్పాటు చేసి హై కమాండ్ భరోసాగా నిలిస్తే కొందరు అయినా ఆగేవారు కదా అన్న మాట ఉంది. ఇపుడు ఏకంగా కడప కాళ్ళ కిందకే నీళ్ళు రావడంతో వైసీపీ హై కమాండ్ అలెర్ట్ అయింది అని అంటున్నారు. ఇక మీదట అయినా వైసీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఇదే తరహా మీటింగులు నిర్వహించి తమ వారిని కట్టడి చేసుకోకపోతే ఏపీలో వైసీపీ రాజకీయ ఉనికికే ముప్పు వచ్చేలా ఉంది అని అంటున్నారు. కడపతో జగన్ మొదలెడుతున్నారు కాబట్టి ఏపీలో ఉన్న జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వైసీపీ ప్రజా ప్రతినిధులతో మీటింగులు వరసగా పెట్టాలని కోరుతున్నారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జగన్ స్థానిక ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల వల్లనే కూటమి వ్యూహం విఫలం అయి పోటీకి దూరం జరిగింది. అధినాయకత్వం అన్నాక తమ పార్టీ వారికి కాపాడుకోవడంలో శ్రద్ధ చూపించకపోతే ఎలా అన్న చర్చ కూడా సాగుతోంది.

## సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం
## దేశ ఆర్థిక పరిస్థితిని బలహీన పరచొద్దు

మొదటి పేజి తరువాయి

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లాలో స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వద్ద ఉన్న డబ్బు ఆధారంగా పెట్రోలు కొనుగోలు చేయరాదని, మన అవసరాన్ని బట్టి కొనుగోలు చేయాలని సూచించారు. డబ్బే ప్రధానంగా వీటిని ఇష్టం వచ్చినట్లు మనం వినియోగిస్తే భవిష్యత్ తరాలను మనం కష్టాల్లో పడేసినట్లు అవుతుందన్నారు. సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక శక్తిని బలహీన పరచడం సరికాదని పేర్కొన్నారు. నౌకాశ్రయాల నుంచి ముడి ఇనుము విదేశాలకు ఎగుమతి అవుతుందని, దీనివల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని , దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కొంత మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారన్నారు.దీన్ని దేశం భరించే పరిస్థితుల్లో లేదని అన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు వెంకయ్య నాయుడు కన్న కల సాకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దంపతులు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు నా చరిత్ర తెలుసు...
## రేవంత్ రెడ్డి చరిత్ర కూడా తెలుసు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన చరిత్ర తెలుసునని... అలాగే సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర కూడా తెలుసునని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతు రుణమాఫీ పాక్షికంగా చేశామని ప్రభుత్వం చెబితే అంగీకరిస్తామని, కానీ పూర్తిగా చేశామంటే ఒప్పుకునేది లేదన్నారు. రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత రూ.17 వేల కోట్లు మాత్రమే చేసిందన్నారు. రైతులకు రూ.14 వేల కోట్లు కోత పెట్టారని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా చేయకుండానే తనను రాజీనామా చేయమని డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. క్షమాపణ చెప్పాల్సింది, రాజీనామా చేయాల్సింది తాను కాదని... పాక్షిక రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించి నేరుగా రైతుల వద్దకే వెళ్లి అడుగుదామా? అని ప్రశ్నించారు. పాక్షిక రుణమాఫీ చేసి తనను రాజీనామా చేయమని అడగడం ఏమిటన్నారు. అసలు కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని మాట చెప్పి... తప్పిందెవరు? అని ప్రశ్నించారు. ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర తనది అన్నారు. రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీలు సంపూర్ణంగా అమలు చేస్తే రాజీనామా చేస్తానని చెప్పానని... కానీ ఏదీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి... 26 లక్షల మందికి మొండిచేయి చూపిందన్నారు.

## విచారణకు గవర్నర్ అనుమతితో
## గతంలో అరెస్టయిన ముఖ్యమంత్రులు

మొదటి పేజి తరువాయి

గతంలో సీఎంలపై విచారణకు గవర్నర్ అనుమతిచ్చిన చాలా సందర్భాల్లో సీఎంలు అరెస్టయ్యారు. దాంతో ఇప్పుడు సిద్ధరామయ్య కూడా అరెస్ట్ అవుతారనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. గవర్నర్ విచారణకు అనుమతించడంతో గతంలో అరెస్టయిన సీఎంల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

లాలూ ప్రసాద్ యాదవ్

1997లో దాణా కుంభకోణానికి పాల్పడినట్లు అప్పటి బీహార్ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆరోపణలు వచ్చాయి. దాంతో విపక్షాలు తీవ్రంగా విమర్శలు చేశాయి. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరడంతో సీబీఐ విచారణ చేయాలనే డిమాండ్ వినిపించింది. తీవ్ర గందరగోళం నెలకొన్న నేపథ్యంలో అప్పటి బీహార్ గవర్నర్ ఏఆర్ కిద్వాయ్.. లాలూ యాదవ్‌పై కేసు నమోదు చేయడానికి అనుమతి ఇచ్చారు. అనంతరం సీబీఐ ఈ కేసు దర్యాప్తును ప్రారంభించింది. విచారణ తర్వాత సీబీఐ నాటి సీఎం లాలూను అరెస్టు చేసింది. దాంతో లాలూ తన భార్య రబ్రీదేవిని సీఎం కుర్చీపై కూర్చోబెట్టారు.

బీఎస్ యడ్యూరప్ప : 2011లో బీఎస్ యడ్యూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్నారు. అదే సమయంలో సంతోష్ హెగ్డే నేతృత్వంలోని లోకాయుక్త యడ్యూరప్పపై అవినీతి ఆరోపణలు చేసింది. యడ్యూరప్ప అక్రమంగా భూములు కేటాయించారని ఆరోపించింది. దాంతో అప్పటి కర్ణాటక గవర్నర్ హన్సరాజ్ భరద్వాజ్.. యడ్యూరప్పపై విచారణకు అనుమతి ఇచ్చారు. హన్స్‌రాజ్ తీసుకున్న ఈ నిర్ణయంపై అప్పట్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. లోకాయుక్త కోర్టు యడ్యూరప్పకు అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. 2011 అక్టోబర్‌లో యడ్యూరప్ప అరెస్టయ్యారు. దాంతో ముఖ్యమంత్రి పదవిని వదులుకున్నారు. ఈ కేసులో యడ్యూరప్ప 23 రోజుల పాటు జైలులో ఉన్నారు. అనంతరం ఈ కేసును సీబీఐ టేకోవర్ చేసింది.

అరవింద్ కేజ్రీవాల్ : 2022లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా కేజ్రీవాల్ ప్రభుత్వ మద్యం పాలసీపై దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. ఈ కేసులో తొలుత అప్పటి ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను సీబీఐ విచారించింది. 2022 అక్టోబర్‌లో ఈడీతోపాటు సీబీఐ.. సిసోడియాను అరెస్టు చేశాయి. సిసోడియాపై కేసు విచారణ జరుగుతుండగానే ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నిందితుడిగా చేర్చింది. సుదీర్ఘ విచారణ తర్వాత 2024 మార్చిలో %జూన% కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. అనంతరం సీబీఐ కూడా తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకుంది. అయితే కేజ్రీవాల్ మాత్రం సీఎం పదవికి రాజీనామా చేయడంలేదు.

మధు కోడా : 2006లో కాంగ్రెస్, జార?ండ్ ముక్తి మోర్చా పార్టీల మద్దతుతో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే మధు కోడా జార?ండ్ ముఖ్యమంత్రి అయ్యారు. కోడా ప్రభుత్వం 2 సంవత్సరాలు సజావుగా కొనసాగింది. ఆ తర్వాత సీఎం మధుకోడాపై మైనింగ్ స్కామ్ ఆరోపణలు వచ్చాయి. బొగ్గు గనుల కేటాయింపులో దాదాపు రూ.400 కోట్ల అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దాంతో అప్పటి గవర్నర్ సిబ్తే రిజ్వీ.. మధుకోడాపై దర్యాప్తు కోసం సీబీఐకి లేఖ రాశారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించినప్పుడు మనీలాండరింగ్‌కు సంబంధించిన ఆధారాలు దొరికాయి. 2009లో కోడా కేసులో సీబీఐ, ఈడీ సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి. విచారణలో కోడాను సీబీఐ అరెస్ట్ చేసింది. 2012 వరకు ఆయన జైలులోనే ఉన్నారు. ఈ కేసులో అతనికి 2017లో శిక్ష పడింది. ప్రస్తుతం మధు కోడా భార్య రాజకీయాల్లో ఉన్నారు.

సిద్ధరామయ్యను అరెస్ట్ చేస్తారా..?

ముడా కుంభకోణంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. దాంతో ఆయనపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కాగా సిద్ధరామయ్యపై కుట్ర జరుగుతోందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. సిద్ధరామయ్యను జైలుకు పంపడం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం సీఎం సిద్ధరామయ్య న్యాయ సలహా తీసుకుంటున్నారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక ప్రభుత్వం కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉంది.

## కొల్ కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనను ఖండిస్తూ

### శ్రీ విజయ సాయి సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ర్యాలి





మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కొల్ కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనను ఖండిస్తూ మెట్ పల్లి పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ విద్యార్థులు ర్యాలి నిర్వహించారు.కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేసారు. ఈ ర్యాలిలో పాఠశాల కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ పాల్గొని వైద్య విద్యార్థి పై జరిగిన దారుణాన్ని తలుచుకుంటే మాటలు రావట్లేదన్నారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు.ఆ న్యాయం వేగంగా, నిర్ణయాత్మకంగా, ఆదర్శప్రాయంగా ఉండాలి అని అన్నారు. ఈ ర్యాలిలో డైరెక్టర్ పుల్ల శ్రీరామ్ భూపాల్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.



## శంషాబాద్ పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ

### శంషాబాద్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ర్యాలీ




శంషాబాద్ (గౌతమ్ న్యూస్): శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించాన విద్యార్థులు. కోల్కత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్లో పనిచేస్తున్న మహిళా జూనియర్ డాక్టర్ పై అమానుషంగా లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ



శనివారం శంషాబాద్ పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, ఎన్ఎస్ఈ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజూ ఆడపిల్లల పై లైంగికదాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగికదాడులు, హత్యలను నిలువరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. కోల్కతాలో వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి, హత్య ఒక్కరే చేశారని నమ్మించి ఒక వ్యక్తిని అరెస్టు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు. ఇది సామూహిక లైంగికదాడి అని డాక్టర్లు చెబుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో. బేటి పడావో, సబ్కా సాథ్-సబ్ కా వికాస్ అని ఘనమైన నినాదాలు ఇస్తున్నా. వాటిని అమలుచేయడంలో వైఫల్యమవుతున్నదని తెలిపారు. నిందితులు అందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య,తరుణ్, తనిష్క,అర్జున్ ఎన్ఎస్‌యూఐ నాయకులు మణికంఠ, అభిషేక్ గౌడ్, వర్ధన్, జగదీష్, అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా చేసుకొని చదువుకోవాలి

నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేడ పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి సూచించారు గత సంవత్సరం 2023 -24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అధిక మార్పులు సాధించిన విద్యార్థులకు నగదు రూపేనా వారితోషికాన్ని అందించే కార్యక్రమం చేపట్టారు మేడపల్లి గ్రామానికి చెందిన విడియాల సూడమ్మా- గోపాలరావు స్మారకార్థం వారి కుమారులు విడియాల గీత సుధాకర్ దంపతులు అమెరికా దేశంలో స్థిరపడి పుట్టిన ఊరు పై మక్కువతో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని ఆలోచనతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు గత 12 సంవత్సరాలుగా నగదు రుపైన పారితోషికము అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఇలా పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా దాతలు పారితోషకం అందజేయడం అవన్నీ అభినందనీయం అని ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు దాతలైన విడియాల గీత -సుధాకర్ లను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నల్లబెల్లి మండల సమైక్యకు ఉత్తమ అవార్డు



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలోని నల్లబెల్లి మండల సమైక్యకు ఉత్తమ సమైక్య అవార్డు లభించింది మండల సమైక్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నల్లబెల్లి మండల సమైక్యకు సంబంధించిన సిఐఎఫ్ కమ్యూనిటీ ఇన్వెస్ట్ ఫండ్ ప్రతి గ్రామంలో ఉన్నటువంటి వివోకు సంబంధించినది అలాగే ఎల్ ఎస్ కు సంబంధించిన బకాయిలు మొత్తం కూడా రికవరీ చేసినందుకాను ఈ ఉత్తమ అవార్డు కలెక్టర్ సత్య శారదా దేవి చేతుల మీదగా ఉత్తమ పురస్కారం అవార్డు అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనూష కోశాధికారి రమ తదితరులు పాల్గొన్నారు

## కొమిరెడ్డి కపిల్ భారతదేశ మేధావి



మల్లాపూర్(గౌతమ్ న్యూస్): మెట్ పల్లి ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క గార్ల చిన్న కుమారుడు శ్రీ కొమిరెడ్డి సతీష్ కపిల్ గారు రచించిన "MALEV-OLENT REPUBLIC అను పుస్తకం భారతదేశంలో అత్యంత ఆదరణ పొందిన ఐదు పుస్తకాల లో ఇది ఒకటిగా నిలిచిన సందర్భంగా మల్లాపూర్ మండలం పాతధామరాజు పల్లి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు. మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయిలో ఉండాలని కోరారు మెట్పల్లి ప్రాంతానికి చెందిన కొమిరెడ్డి కపిల్ గారు ఈ ప్రాతం లో పుట్టి పెరిగి ఇవాళ ప్రపంచ స్థాయిలో జర్నలిస్టుగా న్యాయవాదిగా రచయితగా ఎదిగారు అని తెలిపారు "మేలేవోలెంట్ రిపబ్లిక్ పుస్తకం రచించి నేడు భారతదేశంలో రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో నడుస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి నుతిపెల్లి కృష్ణ వేణు పలుగున్నారు

## రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నన్ను క్రీడారంగంలో ఆదుకుంటే ప్రో కబడ్డీ లీగ్ ఆడుత

### మహమ్మద్ సాదిక్ షేక్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): నా చిన్న వయసు నుంచి క్రీడారంగంలో చురుకుగా పాల్గొంటూ మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు కబడ్డీలో రాణించాను ఇప్పుడున్న రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నాకు సహాయ సహకారాలు అందిస్తే తప్పకుండా తెలంగాణ రాష్ట్రం పేరును నిలబడే విధంగా శ్రీవారంగంలో రాణిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. 2023 ఢిల్లీలో జరిగినటువంటి నేషనల్ ఏషియన్ కబట్టి ఫెడరేషన్ గేమ్స్ లో బ్రాంజ్ పతకం సాధించడం జరిగింది. అలాగే గతంలో గుజరాత్ లోని వోడోదర సో-కాంప్లెక్స్ లో జరిగినటువంటి స్టూడెంట్ ఒలంపిక్ స్టేట్ గేమ్స్ లో సిల్వార్ పథకం సాధించడం జరిగింది. ఇంకా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రా కబడ్డీ పోటీల్లో సిల్వర్ పథకం సాధించడం జరిగింది. నా బాలవయసు నుండి కబ్బడి క్రీడ ఆటని జీవితంగా మలుచుకొని గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు కు క్రీడల్లో సత్తా చాటడం జరిగింది. ఇట్టి విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ అవి నెరవేర్చకపోవడం చాలా బాధాకరం, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ ఆలీ, మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ని కలిసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం కేటాయిస్తామని హామీ ఇచ్చి దాని నెరవేర్చకపోవడం ప్రభుత్వ సహకారం అందించకపోవడం, తండ్రి జానీ ఆటో డ్రైవర్ కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సరమరమై పోయినప్పటికీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా నాకు సహాయ సహకారం అందించాలని, మహబూబాబాద్ జిల్లా మంత్రి సీతక్క, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి వెనుకంజ వేయకుండా విజయం సాధించి, మానుకోట జిల్లా కీర్తిని పెంపొదిస్తానని, కావున దాతల సహాయంతో, రాజకీయ ప్రజా ప్రతినిధుల సహకారం కావాలని వేడుకుంటున్న. ఇప్పటివరకు చాలా రాష్ట్రాలు గుజరాత్ కర్ణాటక తమిళనాడు తెలంగాణ, నేషనల్ అస్సాం ఫ్రైడ్ రైస్ అండ్ గేమ్, న్యూ ఢిల్లీ లాంటి రాష్ట్రాలలో విజయం సాధించి ముందుకు వెళుతున్న నన్ను ఆదరిస్తారని దాతలన్నీ కోరుకుంటున్నా.

## కార్మికవర్గం పై కక్ష్య సాధింపు చర్యలను మానుకోవాలి

### నాలుగు లేబర్ కోడ్ లు,మూడు క్రిమనల్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): బొగ్గు గనుల వేలం పాటలను ఆపాలి.సింగరేణి ప్రాంత బొగ్గు నిక్షేపాలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి. ఆగస్ట్ 20 నుండి 31 వరకు విస్తృత ప్రచారం, సెప్టెంబర్ 1 నుండి 20 వరకు నాలుగు ప్రాంతీయ సదస్సులను, సెప్టెంబర్ 27న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి. కార్మిక వర్గంపై కేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలను వెంటనే ఆపాలని, కార్మిక వర్గాన్ని దోపిడీకి గురి చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను, ప్రజావ్యతిరేక మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలో బొగ్గు గనుల వేలం పాటలను ఆపివేసి సింగరేణి ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలను రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో సింగరేణి యాజమాన్యం పరిధిలోనే కొనసాగాలని, శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ బట్టు అంజయ్య (సురేష్ అన్న) స్మారక భవనంలో జరిగిన ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యతిధి గా పాల్గొన్న జనార్ధన్ మాట్లాడుతూ, గత రెండు గపాలుగా అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ బిజెపి ఎన్ డీ యే ప్రభుత్వం పూర్తిగా బడా సంపన్న కార్పోరేటు శక్తులకు ఊడిగం చేసి దేశ సంపదను కొల్లగొట్టక పోవడానికి గేట్లు బార్లా తెరిచిందని విమర్శించారు. మూడవసారి కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన మోడీ బిజెపి సంకీర్ణ ప్రభుత్వం గత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల కొనసాగింపుగానే పాలనను కొనసాగిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బరితెగించి మాట్లాడడం దేశ కార్మిక వర్గాన్ని మోసం చేయడమేనని అన్నారు. బ్రిటిష్ కాలంలో తీసుకువచ్చిన చట్టాల కంటే అతి భయంకరంగా మోడీ తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు ఉన్నాయని, వీటివల్ల దేశ ప్రజలు, సామాన్యులు, కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తక్షణమే ఈ మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మిక వర్గం బ్రిటిష్ వలస పాలన నుండి నేటి భారత దోపిడీ పాలకవర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నదని, ఈ పోరాటం దోపిడీ పీడన అణిచివేత ఉన్నంతకాలం కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు పోరాడుతూనే ఉంటారని, ఆ పోరాటంలో కార్మిక వర్గం ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 75 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీవోలకు సంబంధించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గెజిట్ ను విడుదల చేయాలని, వేలాదిగా ఉన్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 20 నుండి 31 వరకు ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ సెప్టెంబరు ఒకటి నుండి 20 వరకు తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశానికి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ లింగ్యా, ఎండి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య, తెల బోయిన కృష్ణ, బానోతు లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ సిండికేట్ల పై అధికారుల చర్యలు శూన్యం

### చర్యలు తీసుకోకుంటే లీగల్ గా వెళ్ళడానికి సిద్ధం.

### మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు.

### బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు.



బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో వైన్ షాపుల సిండికేట్ మద్యం ప్రజల ప్రాణాలను హరిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం ప్రేక్షక పాత్ర వయించడం పై మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు మండిపడ్డారు.శనివారం బయ్యారం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజులుగా వైన్ షాప్ సిండికేట్, స్పిరిట్ మద్యంపై, బెల్ట్ షాపుల మద్యం విక్రయాలపై వరుస కథనాలు వస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఆప్కారి శాఖ మొద్దు నిద్రలో ఉందా అని ప్రశ్నించారు.ఈ నెల 20 వరకు సంబంధిత జిల్లా అధికారులు ఆప్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రైవేటు వాహనాలలో ఎటువంటి అనుమతి లేకుండా వైన్ షాప్ ల సిండికేట్ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తే చర్యలు తప్పవని, మద్యం బెల్టు షాపులకు తరలించే ప్రైవేటు వాహనాలు ఎవరు కూడా తరలించేందుకు రావద్దని ఇతవు పలికారు.కావాలని వస్తే ఏ విధమైన చర్యలు జరిగిన దానికి మా బాధ్యత లేదని వివరించారు.సిండికేట్ మద్యంలో సంబంధిత ప్రజాప్రతినిధులు మామూళ్ల మత్తులో జోగుతూ వైన్ షాప్ నిర్వాహకులు ఎమ్మార్పీ రేట్లు విక్రయించకుండా ప్రభుత్వం నుంచి వచ్చిన మధ్యమును బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులు కమిషన్ చూసుకొని మద్యమును గ్రామాలలో,తండాలలో, గూడెం లలో విచ్చలవిడిగా విక్రయాలు చేపట్టడం నేరమని ప్రజా ఆరోగ్యం కాపాడవలసిన ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడకుండా రోగాల బారిన పడే విధంగా వ్యవహరించడం సహేతుకమైన విషయమని తెలిపారు. గుడుంబా నివారణపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అదే విధంగా సిండికేట్ మద్యంపై స్పిరిట్ మద్యంపై బెల్టు నిర్వాహకులపై ఎందుకు బెల్ట్ తీయరని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ మద్యానికి స్వస్తి పలికి బెల్టు నిరోధానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అరికట్టేందుకు ఎంతవరకైనా పోరాడుతామని ఈ నెల 20 తర్వాత మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని మద్యం బెల్ట్ షాపులకు రాకుండా నిరోధించేందుకు తమ చర్యలు ఉంటాయని తెలిపారు.

## కోల్ కతా నిందితులను ఉరి తియ్యాలి

### ఐయంఎ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### వైద్యులకు న్యాయవాదుల సంఘీభావం

### మద్దతుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు.

### అన్ని పార్టీ ల నాయకులు..

### వైద్యులు మరియు ఆసుపత్రి సంస్థలపై హింసపై కేంద్ర చట్టం కోసం అప్పీల్, రెగ్-




మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): వైద్యులుగా మేము సమాజానికి అంకితమైన సేవలను అందిస్తాము మరియు కొన్నిసార్లు రోగి ప్రయోజనం కోసం మా వ్యక్తిగత జీవితాన్ని వదులుకుంటాము. రోగిని రక్షించడానికి మనం ఎంతగానో ప్రయత్నించినప్పటికీ చాలాసార్లు మనం ఊహించని మరణాల వంటి అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అసాంఘిక శక్తుల ప్రమేయంతో మనపై శారీరకంగా, మానసికంగా



దాడులు జరుగుతున్నాయని, వైద్యులు భయానక వాతావరణంలో గడపాల్సి వస్తోందన్నారు. కోల్‌కతాలోని RG KAR మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్‌పై ఇటీవల జరిగిన దాడి



అనాగరిక స్వభావం. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లకు మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాము మరియు వైద్యులు మరియు ఆసుపత్రి సంస్థలపై హింసకు వ్యతిరేకంగా కేంద్ర చట్టం కోసం మేము డిమాండ్ చేస్తున్నాము. IMA ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు మేము 17 ఆగస్టు 06:00 AM నుండి 18 ఆగస్టు 06:00 AM వరకు అన్ని సాధారణ సేవల కోసం ఆల్ ఇండియా మెడికల్ బంద్"ను ప్రకటించాము. వైద్యులుగా వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో మరియు నిష్పాక్షికమైన సేవలను అందించడంలో మేము ఎల్లప్పుడూ సమాజానికి అండగా ఉంటాము. కాబట్టి దయచేసి ఈ భరించలేని పరిస్థితిని అంతం చేయడానికి మరియు డాక్టర్ రోగి సంబంధంలో పరస్పర విశ్వాసం మరియు విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి మాకు సహాయం చేయండి.

## ఐలపూర్ లో హెల్త్ క్యాంపు నిర్వహించిన ఏ ఎన్ ఎమ్ సమ్మక్క





ఏటూరునాగారం(ఐలాపూర్)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏజెన్సీ ప్రాంతమైన కన్నాయిగూడెం మారుమూల ప్రాంతమైన ఐలపూర్ గ్రామంలో ఏ ఎన్ ఎమ్ సమ్మక్క సమక్షంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గడిచిన పది రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు దోమల పెరుగుదల,గ్రామంలో మురికి నీటి కాలువలతో జ్వర భాదితులు ఉన్నట్లు గుర్తించారు. జ్వర లక్షణాలు ఉన్న వల్ల రక్త నమూనాలను సేకరించి వారికి కావాల్సిన మందులు, అందించారు. అలాగే దోమల నివారణ,గురించి వివరించి వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా ,లాంటి జ్వరాల నుండి ఎలా బయటపడాలో సూచనలు ఇస్తూ, వేడి ఆహారాన్నీ మాత్రమే తీసుకోవాలని ,కాచి చల్లార్చిన నీటిని తాగాలని తగు సూచనలు చేశారు.అడవి మార్గాన కాళీ నడకన మైళ్ళ దూరం వెళ్లి,కొండాయ్ వాగును దాటుకుని వచ్చి హెల్త్ క్యాంపు నిర్వహించిన ఏ ఎన్ ఎమ్ సమ్మక్క,ఆశ వర్కర్ల మీద ఆనందం వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాలు కోసం ధరఖాస్తూ చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ అధికారి.

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మహిళ, శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ములుగు జిల్లా మరియు ములుగు నియోజకవర్గంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కొరకు ఈనెల 21 ,22, 23 తేదీలలో అలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక మరియు నమోదు శిబిరం నిర్వహించ బడుతుంది.ఈ శిభిరం యొక్క తేది వివరాలు ఈ నెల 21 న ములుగులో ఉదయం 10 గంటల నుండి గిరిజన భవన్ బండారపల్లి రోడ్డులో మరియు 22న పసర గ్రామ పంచాయతి కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి మరియు 23న ఏటూరు నగరంలో 10 గంటల నుండి గిరిజన భవన్ లో నిర్వహించబడుతుంది. ఈ ఎంపిక మరియు నమోదు శిబిరానికిఅర్హులైనదివ్యాంగులు ఈ క్రింది ధ్రువ పాత్రలతో శిబిరానికి హాజరు కాగలరు. 1.పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 2. సదరం సర్టిఫికెట్ 3.ఆదాయ ధ్రువీకరణ పత్రము /రేషన్ కార్డు 4. ఆధార్ కార్డు కాపీలు 5. యూ ఇ ఏ ఐ కార్డు లతో తప్పక హాజరు కాగలరు అని తెలియజేస్తున్నాం ఈ యొక్క అవకాశాన్ని జిల్లాలోని ప్రతి దివ్యాంగులువినియోగించుకోవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనిన తెలియజేశారు.గత మూడు సంవత్సరాల లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి పొందిన దివ్యాంగులు అర్హులు కారు. వివరాల కోసం ఈ 9550135694,9849390877 ఫోన్ నెంబర్లనుసంప్రదించగలరు .

గమనిక:- ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడం మాత్రమే జరుగుతుంది. గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి, సహాయ ఉపకరణాల పంపిణి కార్యక్రమంనిర్వహించబడుతుంది .

## అత్యాచార నిందితులను అరెస్ట్ చేయాలి

### భూక్య జంపన్న ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు



ఏటూరునాగారం(ములుగు) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించు కునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని నిరసిస్తూ జంపన్న అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమిపట్టనట్లువ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అయన కోరారు.

## గ్రేవ్ కేసులు పై సమీక్షా సమావేశం

### నూతన చట్టాలను అనుసరిస్తూ పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా పరిధి సీఐలు, డిఎస్పీలతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రేవ్ కేసులు పై సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమీక్షలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులు, మర్డర్, రేప్, పోస్కో కేసుల గురించి అధికారులతో చర్చించి తగు సూచనలు చేయడం జరిగింది. పెండింగ్ లొ ఉన్న కేసులు నూతన చట్టాలను అనుసరిస్తూ దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు. సైబర్ నేరాల పై గ్రామీణ ప్రాంతాలలో వారికి సైతం అవగాహనా కలిపించాలని అన్నారు. నిందితుండికి శిక్ష పడినపుడే ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డి.సిఆర్.బి సీఐ సత్యనారాయణ, సీఐ లు పాల్గొన్నారు.

## సింగరేణి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని చైర్మన్ కు వినతి పత్రం

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నేత కోట శివశంకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి హెడ్ ఆఫీస్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారిని కలిసి సింగరేణి విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలపై వివరణాత్మకంగా 15 పాయింటులతో కూడిన వినతి పత్రాన్ని చైర్మన్ కి అందించి సింగరేణి విద్యా వ్యవస్థలను మొత్తం ప్రక్షాళన చేయాలని సింగరేణి ఎంతో ప్రతిష్టాత్మకంగా సెంట్రల్ సిలబస్ తీసుకురావాలని చైర్మన్ దృఢ నిశ్చయంతో ఉన్నారని కానీ విద్యాసంస్థల్లో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని అనేకమంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు సరైన టీచర్లు లేక విద్యార్థుల సంఖ్యకు తగ్గ బోధన బోధనేతర సిబ్బంది లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి వ్యాప్తంగా అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న నోటిఫికేషన్లు వేసి పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలైనా ఇప్పటికీ అనేకచోట్ల సరియైన రిక్రూట్మెంట్ జరగలేదని జరిగిన రిక్రూట్మెంట్ కూడా మొత్తం తప్పుల తడాఖాతో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఈ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేయాలని కోటా శివశంకర్ వినతి పత్రం అందజేశారు.

## అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి




టేకులపల్లి(గౌతమ్ న్యూస్): సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కోల్ కత్తా లో వైద్యురాలి పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన ముష్కరులను త్వరగా గుర్తించి వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ కిరణ్ కుమారి అరుణకుమారి నాగు బండి వెంకటేశ్వర్లు, ధర్మపురి రవికుమార్, కొర్లకుంట రమేష్ బాబు, దనసరి రాంబాబు జోగా వెంకన్న, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ

### రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ.



ఏటూరునాగారం(ములుగు) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల



మంత్రి దనసరి అనసూయ సీతక్క తో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తేకఠినంగావ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు, ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి డి పోచం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి. ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ. ఓటరు నమోదు కార్యక్రమం పై రాజకీయ పార్టీలతో సమావేశం.ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య




ఎన్నికలఅధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజలనుంచిఅభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపొందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలోఅవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్నపొరపాట్లుపరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో రెవెన్యూ డివిజన్ అధికారి కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్, లైబ్రరీ పుస్తకాల పంపిణి

## ప్రేరణ, ఐఐటీ జెఈఈ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించిన




### నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్ శాస్త్రవేత్త

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, నెల్లికుదురు మండలం చిన్న ముప్పారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్, పరీక్ష పుస్తకాలు, ఇంగ్లీష్ డిక్షనరీ, నవోదయ పుస్తకాల పంపిణి, ప్రేరణ, మరియు ఐఐటీ జెఈఈ పరీక్ష అవగాహన కార్యక్రమం పాఠశాల హెడ్ మాస్టర్ ఎఫ్.ఎ.సి. బి.రవిందర్ అధ్యక్షతన, ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ ఇండియా వ్యవస్థాపకులు మోహన్ శాస్త్రవేత్త, సేవ సైనిక్ రమేష్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ - మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ సేవ సైనిక్ మోహన్ మాట్లాడుతూ విద్య మరియు జీవితంలో పెట్టుకోవల్సిన లక్ష్యం పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు అని, అలాగే ఉపాధ్యాయుల మరియు తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండ విని, పాటించాలి అని సందేశం ఇచ్చారు. ఐఐటి, ఎన్.ఐ.టి. ఇంజనీరింగ్, నీట్ మెడిసిన్ దేశంలో వున్న ముఖ్య కాలేజీలా అడ్మిషన్, ప్రాముఖ్యత గూర్చి తెలియజేసారు. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయి, అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభావాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి విలవుతుందని తెలిపారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగ ఉంటుంది. ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ వాట్సాప్ నెంబర్ 78927 82387 కి సంప్రదించవచ్చు అని మరియు మంచి ఆలోచన, అలవాట్లను పాటిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఫౌండేషన్-సేవ సైనిక్ రమేష్ తెలియజేసారు. హెడ్ మాస్టర్ ఎఫ్.ఎ.సి. బి.రవిందర్ మరియు ఫౌండేషన్ కోఆర్డినేటింగ్ ఉపాధ్యాయులు ఎ.రమేష్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాస్త్రవేత్త మోహన్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి మరియు సేవ సైనిక్ బి.రమేష్ ఆధ్వర్యంలో ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థుల మేలు కోసం ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ బి.రవిందర్, ఎ.రమేష్, జె.నాగరాజు, ప్రమోద్ కుమార్, ఇ.శ్రీనివాస్, నగేష్, తారీఖ్ ఖాన్, ఇ.శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగకు రాష్ట్రం సన్నద్ధం

## తెలుగు రాష్ట్రాలలో రాఖీ పండుగకు ప్రత్యేకత



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 19న రాఖీ పండుగ రక్షాబంధన్ నిర్వహించు కోవడానికి రాష్ట్రం యావత్తు సిద్ధమైంది, ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజు వచ్చే రాఖీ పండుగ తెలుగు ప్రజలకు ఎంతో విశిష్టత ప్రత్యేకత అంతరించుకున్నదని చెప్పవచ్చు, రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అనే పిలిచే ఈ పండుగను తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు, కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తుంటారు, ఈ పండుగ రోజు అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు మధ్య ప్రేమ అనురాగాల సూచకంగా ఈ పండుగ జరుపుకుంటారు, అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ అనురాగంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం ఇత్తం జరిగిన సమయంలో యుద్ధంలో ఓడిపోయిన దేవతలు రాజు దేవేంద్రుడు నిర్వీరుడై తన పరివారమంతటికి రాఖీ పౌర్ణమి రోజు






మహిళలు సోదరులకు ఇంటికి వెళ్లి ముందుగా కుంకుమ బొట్టు పెట్టి తలపై అక్షంతలు వేసే తర్వాత హారతి ఇస్తూ రాఖీ కట్టడం జరుగుతుంది ఆ తర్వాత అన్న తమ్ముళ్ల కు స్వీట్ తను తినిపించి ప్రేమానురాగాలను పంచుకుంటారు, ఆపదలో ఉన్న ఇంటి ఆడపడుచు తన సోదరులకు రాఖీ కట్టి అనుబంధాన్ని తెచ్చుకుంటారు, ఈ పండుగ రోజు ఎక్కడ ఉన్నా అక్క చెల్లెలు తమ తమ అన్న తమ్ముళ్ల దగ్గరకు ఎంత దూరం ఉన్నా కూడా వెళ్లి రాఖీ కట్టి తమ అన్న తమ్ముళ్ల ఆశీర్వాదం తీసుకొని వస్తుంటారు, ప్రతిఫలంగా అన్న తమ్ముళ్లు రాఖీ కట్టిన తమ అక్కచెల్లెళ్లకు తమకు తోచిన విధంగా సహాయం కొత్త కొత్త దుస్తులు ఇతర వస్తువులు ప్రేమతో ఇవ్వడం ఆనవాదిగా వస్తుంది, ఈ పండుగ ప్రత్యేకతను తెలుగు ప్రజలు చాటుకుంటారు,

# జ్యోతిబాపూలే విద్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్జి తిరుపతి




మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు హైదరాబాద్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహబూబాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని ప్రభుత్వ నిధులచే నడుస్తున్న అన్ని గురుకులాలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి తగు చర్య నిమిత్తం రిపోర్టును సంబంధిత శాఖల అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ కు పంపించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సమర్పించడం జరుగుతుందని కావున అధికారులందరూ పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, ఆరోగ్య విషయాలు, మరియు భద్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని చెప్పడం జరిగింది. పై ఆదేశాల్లో భాగంగా శనివారం మహబూబాద్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి. జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్డులో గల బాలుర జ్యోతిబాపూలే విద్యాలయాన్ని సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్నటువంటి సౌకర్యాలను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి వంటగదితో, స్టోర్ రూమ్ మరియు పిల్లల బాత్రూములు స్వయంగా పరిశీలించి అక్కడ ఉన్న అపరిశుభ్రత, ఇతర విషయాల గురించి సంబంధిత ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులుకు తగు సలహాలు ఇవ్వడం జరిగింది. తిరిగి మళ్లీ వారం పది రోజుల్లో హాస్టల్ సందర్శించినప్పుడు ఇప్పుడు చూసినటువంటి లోపాలన్నింటిని సరిదిద్దవాల్సిందిగా ఆదేశించడమైనది. ప్రతినెల జిల్లా పరిధిలోని మొత్తం అన్ని అన్ని రకాల వసతి గృహాల సందర్శించి అక్కడున్న వసతులపై తగు చర్యల నిమిత్తం అధికారులకు పంపడం జరుగుతుంది. ఈ సందర్శనలో భాగంగా పిల్లలకు చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. చిన్న పిల్లల చేత మారకద్రవ్యాలను అక్రమరవాణా చేయించడం, వాటికి అలవాటు చేయడం వలన తమ ఆరోగ్యాలను నాశనం చేసుకోవడమే కాకుండా పోలీసు వారి చేతిలో చిక్కి బావిజీవితాలను ఆగం చేసుకుంటున్నారని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, న్యాయవాదులు మహేందర్, బాలాజీ, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్, వార్డెన్, మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించిన

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శనివారం మానుకోట జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతి పొందిన జిల్లా పోలీస్ సిబ్బంది మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్ లో మరిన్ని పదోన్నతులు పొందుతూ జిల్లాకు మరియు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. పదోన్నతులు పొందిన వారి వివరాలు - సీహెచ్.రవీందర్ - సీరోల్ నుండి ఏ.ఆర్ అటాచ్, శంకరయ్య - నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్, గణపతి రావు - కొత్తగూడ పోలీస్ స్టేషన్, అశోక్ రెడ్డి - కురవి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందారు.

# చికిత్స పొందుతూ రైతు మృతి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): రాంపురం గ్రామపంచాయతీ రాంపురం తండా చెందిన బానోత్ ధర్మానాయక్ వయసు 75 సంవత్సరములు కిడ్నీలో ఇన్ఫెక్షన్ కారణంగా గత వారం రోజులుగా ఖమ్మం కాకతీయ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు హాస్పటల్లో తుది శ్వాస విడిచారు, ఆయన మరణ వార్త విని రాంపురం గ్రామానికి కోపరేట్ చైర్మన్ లక్కినేని సురేందర్ మృతునికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో లక్కినేని శ్యాంబాబు,మాజీ ఎంపిటిసి బాలకృష్ణ భూక్యా పాపనాయక్, బర్మావత్ శివకృష్ణ పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన వారిని వెంటనే శిక్షించాలి

## భారత జాతీయ మహిళా సమైక్య (సిపిఐ) జిల్లా నాయకురాలు రత్నకుమారి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించడం జరిగినది.ఈ సందర్భంగా భారత జాతీయ మహిళ సమైక్య జిల్లా నాయకురాలు రత్నకుమారి మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన చాలా బాధాకరమైన విషయం ఎన్ని చట్టాలు వచ్చినా నేరస్తులను అదుపులో పెట్టలేకపోతున్నారు 8 నెలల పసి గుడ్డు నుండి 10 సంవత్సరాల బాలిక 90 సంవత్సరాల వృద్ధురాలిని కూడా వదలని ఈ దుర్మార్గులకు కచ్చితంగా ఉరిశిక్ష పడాలి, గల్ఫ్ దేశాలలోచిన్న తప్పు చేసిన వెంబటే షూట్ చేయడమా లేదా ఉరిశిక్ష వేయడమా అమలు చేస్తారు, అలాంటి చట్టం మనదేశంలో రావాలి,కానీ మనదేశంలో సంవత్సరాల తరబడి కోర్ట్ల చుట్టూ తిరిగి తిరిగి ఎప్పటికో శిక్ష పడుతుంది, లేదా బెయిల్ మీద బయటికి వచ్చేస్తాము అనే ధైర్యముతో ఈ దుర్మార్గుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయి, వెలుగులోకి వచ్చేయి కొన్ని వెలుగులోకి రానివి కోకొల్లలు, ఎన్ని చట్టాలు తెచ్చినా వీరు మారరు, ఈ దుర్మార్గులు మారాలి అంటే ఉరిశిక్ష మార్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కఠిన నిర్ణయాలు తీసుకుని ఉరిశిక్ష అమలులోకి తెస్తేనే ఇలాంటి ఆగడాలు ఆగుతాయి,దోషులు ఎంతటి వారైనా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సమాఖ్య డిమాండ్ చేస్తున్నాము మరి ముఖ్యంగా మనదేశంలో గంజాయి, కుకెన్ లాంటి డ్రగ్స్ సేవించడం వలన ఎంతటి అరాచకానికైనా తెగబడుతున్నారు, వాటిని అరికట్టాలని ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నాము, ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు కరిష రత్నకుమారి, మద్దెల విజయలక్ష్మి, పల్నాటి వీణ, షమీమ్,శాంతి, సునీత, బుజ్జమ్మ, ప్రమీల,లావణ్య,శ్రీరాముల విజయలక్ష్మి,మానస,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మిక సమ్మేళనం

## రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ జనరల్ సెక్రెటరీ భరణి భానుప్రసాద్

# 18 నెలల డి.ఏ పెండింగ్



మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి బైకులపై ర్యాలీగా రైల్వే క్వార్టర్స్ లోని కమ్యూనిటీ హాల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ జనరల్ సెక్రెటరీ భరణి భాను ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నుండి వరంగల్ వరకు గల సంఘ్ బ్రాంచ్ యొక్క



నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భరణి భాను ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, 18 నెలల డి.ఏ పెండింగ్ లో ఉండడం వలన రైల్వే కార్మికులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని వెంటనే అది కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన ప్రస్తుతం ఉన్న కార్మికులపై పని భారం పెరుగుతుందని, ఇది కార్మికుల పని విధానంపై పెను ప్రభావం చూపుతుందని కాబట్టి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ ఉంటుంది కాబట్టి ఎనిమిదవ వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి ప్రభురాజు, డివిజనల్ అధ్యక్షులు కొత్త మురళీకృష్ణ మాట్లాడుతూ కార్మికుల వెన్నంటే సంఘ్ ఉంటుందని కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా మేమున్నామని వారితో పాటు నడుస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన బ్రాంచ్ సెక్రటరీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడడానికి సంఘ్ ఎల్లవేళలా ముందు ఉంటుందని కార్మికుల శ్రేయస్సుకై డాక్టర్ మర్రి రాఘవయ్య ఆధ్వర్యంలో ఎల్లవేళలా పనిచేయడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. నూతన కార్యవర్గానికి కల్పించిన ఈ సదవకాశానికి డివిజన్ నాయకత్వానికి మరియు జోనల్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డివిజన్ సెక్రెటరీ చింతా మురళి, కేంద్ర కార్యవర్గ సభ్యులు జేమ్స్ పాల్, సాదినేని వెంకటనారాయణ, నాగరత్నం, డివిజనల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాక రాజ్ కుమార్, వివిధ బ్రాంచెస్ సెక్రటరీలు దశరథ బొల్లా, బల్విందర్ సింగ్, అఖిలాష్, బషీర్ అలీ, స్వామి, వరంగల్ బ్రాంచ్ ట్రెజరర్ రఫీ, కిషోర్, రాంబాబు, సునీల్, లక్ష్మణ్, రమేష్, రాకేష్, రాజేష్ మరియు కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానుకోట బంద్ విజయవంతం

## హాస్పిటల్స్ పాక్షికంగా బంద్, ఉదయం 11 గంటలకు ఓపెన్, వీరిని ఆపేది ఎవరు.....

### హిందూ ఐక్యవేదిక మానుకోట జిల్లా

మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలో బంగ్లాదేశ్ లోని హిందువుల మీద, హిందూ దేవాలయాల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా హిందువులకు మద్దతుగా హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు మానుకోట బందును అన్ని హైందవ సంఘాలు కలిసి కట్టుగా విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా ఒక 30 శాతం మంది ప్రజలు పాల్గొన్నారు ఒక 30% మంది ప్రజలు మాత్రమే ఎందుకు బంద్ చేస్తున్నామో అర్థం చేసుకొని వాళ్ళంతట వారే వారి వ్యాపార కేంద్రాలను బంద్ చేసి మాతో పాటుగా ర్యాలీలో పాల్గొన్నారు. మిగిలిన 70% మంది అసలు బందు దేనికో కారణం తెలుసుకోవడానికి కూడా ఇంట్రెస్ట్ గా లేరు, మానుకోట బంద్ అంటున్నారు ఓ 11, 12 దాకా పనిచేస్తాం. ఆ తర్వాత మా వ్యాపారాలు మేం చేస్తాం అని అంటున్నారు, కనీసం మాకు సంతోషం కలిగించే విషయం ఏంటంటే 30 శాతం మందిలో అయినా మార్పు మొదలైంది , ఈ సందర్భంగా మానుకోట జిల్లాలో స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపారస్తులకి , ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకి , కొన్ని ప్రవేట్ సంస్థలకి మా హిందూ ఐక్యవేదిక తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.



బందు పాటించని హాస్పిటల్ వారు

ప్రైవేట్ హాస్పిటల్ వారు ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన, 24 గంటల బంధు పిలుపునిచ్చి, హాస్పిటల్స్ వారు వారు ఇచ్చిన పిలుపుని వారే బేకాతరు చేస్తూ, హాస్పిటల్లో ఊపి సాధారణ సేవలు బంధువు అని చెప్పి, హాస్పిటల్ నిర్వాహకులు ఓపెన్ చేసి దర్జాగా కూర్చున్నారు. హాస్పిటల్ వారే ఇలా ఉంటే మిగతా వారి పరిస్థితి ఏందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# నిరుపేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్

## మహేష్ గౌడ్ కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ

## నిస్వార్థమైన సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ - గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న, మోడం వెంకటేశ్వర్లు

## సహాయం అనే పదానికి నిలువెత్తు నిదర్శనం చిలువేరు సమ్మయ్య గౌడ్

కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, పోడేటి దినేష్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం, కల్వల గ్రామానికి చెందిన చిరగాని కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందావా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న, మోడం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ పని చేస్తుందని ఎంతోమందికి అండగా ఉంటూ ఆదరిస్తున్న ఫౌండేషన్ అని ఇలాంటి మంచి మనసుతో ముందుకొచ్చి సేవ చేయడం అనేది గర్వించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, పోడేటి దినేష్ లు మాట్లాడుతూ ఎలాంటి పదవులు ఆశించకుండా నిస్వార్థంగా సేవలందిస్తూ ఏదో మొక్కుబడిగా ఇతరుల మెప్పు కొరకు ఒక్కరికి ఇద్దరికే కాకుండా మంచి ఆలోచనతో ఫౌండేషన్ నుండి ఎన్నో కుటుంబాలకు అండగా నిలబడుతున్నారని ఎన్నో కుటుంబాలలో ఆసరాగా ఉంటూ ఆనందాన్ని నింపుతున్నారని అలాంటి సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఇప్పుడు మండల కేంద్రంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ పరామర్శలో ఫౌండేషన్ సభ్యులు సాయి గౌడ్, గండి వీరేందర్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, సతీష్ గౌడ్, రేసు సాయి గౌడ్, రాజేందర్, శ్రావణ్, సురేందర్, మనోజ్, మునేష్, వల్లాల యాకన్న, చిరగాని చిన్న నారాయణ, చిరగాని బిక్షం, బొగ్గుల చంద్రం, ఓరుగంటి కృష్ణమూర్తి, కదిరి వెంకన్న, పోడేటి రామచంద్రయ్య, మాచర్ల మల్లేశం, కదిరే ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా పట్టివేత



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి కి చెందిన వ్యాపారి అనబత్తుల రామ కోటేశ్వరరావు షాపులో నిషేధిత గుట్కాలు లను టేకులపల్లి ఎస్సై పి సురేష్ వారి సిబ్బందితో పట్టుకున్నారు పట్టుబడిన గుట్కా విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని దానిని సీజ్ చేయటం జరిగిందని టేకులపల్లి ఎస్సై పి సురేష్ తెలియజేశారు.

## అటవీ సంపద దోచుకున్న అక్రమార్కులపై చర్యలు



అన్నపురెడ్డిపల్లి,(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ఉన్నత అధికారులు అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలోని వన సంరక్షణ సమితి ప్లాంటేషన్ ను శనివారం సందర్శించారు. ప్రజాదర్బార్ దినపత్రికలో శనివారం వచ్చిన వన సంరక్షణ సమితి జామాయిల్ వనంలో... గొడ్డలి వేటుకు కారుకులెవరు?



అను శీర్షికతో ప్రచురితమైన వార్తకు అటవీశాఖ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ ఆఫీసర్(ఎఫ్డిఓ)కోటేశ్వరరావు. టాస్క్ ఫోర్స్ అధికారి బివివిఎస్కే ప్రసాద్. ఫ్లయింగ్ స్క్వాడ్ పార్టీ అధికారి కృష్ణమాచారి స్పందించారు. జామాయిల్ ప్లాంటేషన్ లోని నరికిన చెట్ల మొదళ్ళను ఉన్నతాధికారులు పరిశీలించి. సిబ్బందితో కొలతలు వేసి నమోదు చేసుకున్నారు. జామాయిల్ లోడ్ ను తరలించిన ట్రాక్టర్లను, జామాయిల్ దుంగలను చెట్లు నరికేందుకు ఉపయోగించిన కోత మిషన్లను స్వాధీనపరచుకున్నామన్నారు.చెట్లను నరికించిన రాచకొండ నాగేశ్వరరావు పై కేసు నమోదు చేశామన్నారు.నరికిన అటవీ సంపద విలువ డెభై మూడు వేల ఎనిమిది వందల తొంభై మూడు రూపాయలు గా పరిగణించామన్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు వివరించారు.అటవీ సంపదను కొల్లగొట్టే ఎంతటి వారినైనా వదిలిపెట్టేదెలేదన్నారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.విచారణలో అటవీశాఖ టాస్క్ ఫోర్స్ ఎఫ్ఎస్ఓలు క్రాంతి కుమార్, లక్ష్మీనారాయణ,ఎఫ్బిఓలు రాములు, రాఘవరావు, ఫ్లయింగ్ స్క్వాడ్ పార్టీ డిఆర్ఓ శ్రీనివాసరెడ్డి, ఎఫ్ఎస్ఓ పోషాలు, చంద్రుగొండ రేంజర్ ఎల్లయ్య,అన్నపురెడ్డిపల్లి సెక్షన్ ఆఫీసర్ సింగ్, బీట్ ఆఫీసర్లు ఆదినారాయణ, అచ్చయ్య, భాస్కర్,సిబ్బంది రాములు,మురళి, సుధాకర్,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కలకత్తాలో వైద్య కళాశాల విద్యార్థిని హత్యపై
# సమగ్ర విచారణ జరపాలి

### ఆర్జీకార్ ఘటనను నిరసిస్తూ పి.డి.ఎస్.యు.ర్యాలీ.




మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): కలకత్తా రాష్ట్రంలో ట్రైనీ వైద్య విద్యార్థినీపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి చే సమగ్ర విచారణ జరిపి,దోషులను కఠినంగా శిక్షించాలని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని,పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు.జిల్లా కమిటి ఆధ్వర్యం లో కలకత్తా లోనీ ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య విద్యార్థి నీపై జరిగిన హత్యచారాన్ని నిరసిస్తూ జె.ఎన్.టి.యు.హెచ్.కళాశాల నుండి అర్.టి.ఓ.ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందార్భంగా బి.నరసింహరావు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు నేటికి విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్,, అశ్లీల చిత్రాలు ,బూతు సాహిత్యాల ను పూర్తిస్థాయిలో అరికట్టకుండా దిశా, నిర్భయ లాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం ఏమిటని పాలకులను ప్రశ్నించారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీ కార్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థిని కుటుంబాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆఫీసులో, ఇతర అన్ని ప్రదేశాలలో పనిచేస్తున్న మహిళలకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు. జిల్లా అధ్యక్షులు బొట్ల గౌతం, మహబాద్ పట్టణ కార్యదర్శి ఎం. సుహీత, జిల్లా నాయకులు ఎం.శృతి, బి. గణేష్ ,ఎం. శృతి, పి. రామచంద్రన్, బి. సాయికుమార్, ఓ.దేవేందర్ టి. మల్లికార్జున్, నితిన్, బి. జస్వంత్, జె. రామ్ లాల్ ,ఏ. అభిలాష్, జి. శ్రీనివాస్, బి. లక్ష్మణ్ పి.డి.ఎస్.యు. మాజీ జిల్లా అధ్యక్షులు పైన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 333 వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శివనగర్ , వరంగల్ జిల్లా కు చెందిన " శ్రీలేఖ పుట్టినరోజు సందర్భంగా భర్త సతీష్ సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 333 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీలేఖ సతీష్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ట్క

# బహుజన సింగం సర్దార్ సర్వాయి పాపన్న !!

### "తెలంగాణ పౌరుషానికి ప్రతీక సర్దార్ పాపన్నగౌడ్:
### పేదోళ్ల రాజు , సర్దార్ సర్వాయి పాపన్న
### ఈనెల 18న జయంతి వేడుకలు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఊరు కొడితేనేమి పలం, వాడ కొడితేనేమి పలం, కొడితే బందర్ బస్తీలు కొట్టాలి, నెల్లూరు కొట్టాలి, మైసూరు కొట్టాలి, కొడితే గోల్కొండ కొట్టాలి, రాజులం కావాలి రాజ్యామేలాలని బహుజన కులాలను ఏకం చేసి, రాజ్యాధికార కాంక్షను రగిలించిన పోరాట యోదులు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్.. తెలంగాణలో స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసి,దక్కన్ రాజ్యంపై డిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర బావుటా ఎగరవేసిన బహజన విప్లవవీరుడు సర్వాయి పాపన్న గౌడ్. జనన మరణాలు తెలియని వారు చాలా మంది ఉంటారు. కాని సార్ధక నామం కలిగిన వారు అరుదుగా ఉంటారు. అలాంటి కోవకు చెందిన వారే సర్వాయి పాపన్న. పుట్టక సాధరమైన ఆయన జీవించిన కాలం అసాధరణమైనది. వ్యక్తి గా కాకుండా బహుజన శక్తిగా ఎదిగిన ధీశాలి సర్వాయి పాపన్న. . 16చివరి నుండి 17 వ శతాబ్దంలో ప్రజాస్వామ్య సౌరబాలను వెదజల్లారు సర్వాయి పాపన్న . చరిత్ర లోతుల్లోకి వెలితే 300 సంవత్సరాలకు పూర్వమే సమ సమాజం కోసం కార్యాచరణ ప్రారంభించి సఫలీకృతులయ్యాడు పాపన్నబీ సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించాడు.మొదట్లో కుల వృత్తి గీత వృత్తినే స్వీకరించారు. కాని 17 వ శతాబ్దంలో మొఘల్ పాలనలో డిల్లీ కేంద్రంగా తెలంగాణ ప్రాంతంలో పెత్తందార్ల పునాదులు ప్రజలను పీడిస్తున్నాయి.



ఈ పరాయి పాలనలో బానిసలుగా బతకడం కంటే స్వయం పాలన చేసుకుందాం అని పాపన్న ఆలోచనలు చేశాడు. స్వతహగా నాయకత్వ లక్షణాలు ఉన్న పాపన్న అనేక కులాలను సమన్వయం చేయడమే లక్ష్యంగా అనుకున్నాడు. ఈ సమయంలో తోటి బహుజన కులలైన గొల్ల బయ్యాన్న , మున్నూరు సిద్దయ్య, కుమ్మరి గోవింద్, సాకలి సర్వన్న , మంగళి మాసన్న , దూదేకుల పీర్, కొత్వాల్ మీర్ సాహేబ్, జక్కుల పెరమాలు, లంబాడి లాల్ ఇలా అనేక మంది బహుజన కులలైన వారిని చేరదీసాడు మొగలు రాజరికపు పునాదుల్లో సామ్యవాదాన్ని స్థాపించటమే లక్ష్యంగా ప్రతినను ప్రకటించాడు. కులం,మతం,వర్గ బేధం లేని అనేక మందితో సైన్యాన్ని తయారుచేసి మొగలు రాజరికపు పునాదులు కదిలించాడు పాపన్న . మొఘల్ ఎదురించి అణగారిన వర్గాల ప్రజలను రాజులను చేసి స్థానికంగా కోటలను నిర్మాణం చేసి ఒక్క సామాజిక వర్గం వారిని ఒక్కో ప్రాంతానికి రాజులను చేసాడు, తాటికొండ, ఖిలాషాపురం వేముల కొండ,,భువనగిరి,సర్వాయిపేట ,వరంగల్ లాంటి ప్రాంతాల్లో 33 కోటలు నిర్మాణం చేసుకున్నారు. 12 వేల మందితో మొగలు సామ్రాజ్య వాదుల పాలనపై స్వయం పాలన జెండా ఎగురవేసాడు. తాటి కొండ ఖిలేషాపురం భువనగిరి కోటల కేంద్రం గా పాలన సాగించాడు పాపన్న. గోల్కొండ కోటపై ఆత్మగౌరవ యాత్ర కొనసాగించి విజయం సాధించాడు సర్వాయి పాపన్న. ప్రపంచంలో ఏ సాంకేతిక అందుబాటులో లెనప్పుడు పటిష్టమైన కోటల నిర్మాణం పాపన్న కాలంలో నిర్మించబడ్డాయి. ముంగిట్లో ముత్యాలు రాశులు గా పోసి అమ్మిన గోల్కొండ ను ఆరు నెలలు ఏలినాడు పాపన్న .ఈ కాలంలో పాపన్న జన హ్రదయ సంస్కరణలు చేశాడు.పాపన్న పాలనలో పన్నులు లేవు. కులవృత్తులనుప్రోత్సహించాడు. వేలాది ఎకరాల్లో తాటి ,ఈత వనాలను పెంచుటకై క్రృషి చేశాడు. వ్యవసాయ అభివృద్ధి కోసం గుట్ట లపై గొలుసు కట్టు చెరువులు త్రవ్వించి,చెక్ డ్యాంల నిర్మాణం చేసి వ్యవసాయాన్ని ప్రోత్సహించాడు. దాదాపు 12 వేల అరుకల భూమిని పేదలకు పంపిణీ చేసాడు. ఇప్పటికి సర్వాయిపేట గుట్టల్లో ఉన్న సెలయేర్లు, వాగులు, వంకలు, అపారమైన వనవృక్షం ఎన్నో వన్యప్రాణులు, ఔషధ మొక్కలు, కిలకిలరాగాలు,జీవ వైవిధ్యం దర్శనమిస్తుంది. ఇది పాపన్న పాలనాధక్షణకు నిదర్శనం, పూలే ,అంబేద్కర్ మార్క్స్ కంటే ముందే సామాజిక న్యాయాన్ని సమసమాజ హితం కోసం కృషి చేశాడు పాపన్న . తన రాజ్యంలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే గ్రామదేవతలకు చోటునిచ్చి బహుజన పండుగలను ప్రోత్సహించాడు.నేటికి పాపన్న నిర్మించిన హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం, గోల్కొండ కోట పైన ఎల్లమ్మ గుడులు సజీవసాక్షం. స్వతంత్ర భావాలను చూసి మొగల్ బహదూర్ షాబీ పాపన్నకు స్నేహ హస్తం అందించారు. దక్కన్ మొగల్ కేంద్రానికి తగిన కప్పం చెల్లిస్తే గోల్కొండ రాజ్యానికి రాజును చేస్తానని చెప్పడంతో పాపన్న పద్నాలుగు లక్షలు ఇతర విలువైన కానుకలు చెల్లించడంతో పాపన్న ను గోల్కొండ సింహాసనంకు రాజును చేసి రాజా దుస్తులు ఖడ్గం ఇచ్చి రాజాభరణాలతో గోల్కొండ పరిగనకు రాజును చేసాడుబీ బహుదురుషా. ఈ విషయం తెలుసుకున్నా స్థానిక పాలకులు పాపన్న పై కక్ష పూరితంగా వ్యవహరించి డిల్లి లోని ఇంపిరియల్ లా కోర్టు కు వెల్లి అక్కడ వారికి అనుకూలంగా తీర్పు తెచ్చుకుంటారుబీ కల్లు గీత సామాజిక వర్గం వాల్లు రాజరికానికి అర్హులు కారాని తీర్పు వెలువడంతో అంతమొందించడానానికి పాపన్న పై అనేక కుట్రలు పన్నడం మొదలవుతుంది .ఈ పోరాటం లో అనేక దపలుగా పాపన్న మొగల్ సైన్యాన్ని వీరోచితంగా ఎదుర్కొని ఓడించడం జరుగుతుంది సామ్యవాద గొంతుక అయిన పాపన్న చరిత్రనుపాలకులు నిర్లక్ష్యం చేస్తే జానపద కళాకారులు ప్రపంచ వ్యాప్తంగా పాపన్న చరిత్ర కు నేటి వరకు గుర్తింపు తీసుకు వచ్చారు. ఔరంగజేబు కాలంలో ఖాఫీఖాన్ అనే రచయిత ఉండేవారు అనివార్య కారణాల వలన హస్తిన ను వదిలి గోల్కొండ కు వచ్చి రహస్య జీవనం కొనసాగించారు. ఔరంగజేబు గురించిన వివరాలను ముంతకాబ్ ఉల్ లులాబ్ పేరుతో పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకం ఆధారంగా యూరోపియన్ చరిత్ర కారుడు రిచర్డ్ యమ్ ఈటన్ A social History of the Deccan 1300-1706 పేరుతొ పుస్తకాన్ని రాశారు. అది కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రచురించటం విశేషం. సర్ధార్ పాపన్న చిత్ర



బండారు సుధాకర్ గౌడ్

పటాన్ని ఆ పుస్తక ముఖ చిత్రం గా ప్రచురించడం విశేషం. ఇంగ్లండ్ లోని ఆల్బర్ట్ మ్యూజియం లో పాపన్న చిత్రం ఉండటం పాపన్న ధీరత్వానికి సూచిక.

సేకరణ:-

బండారు సుధాకర్ గౌడ్, సంగినేనిపల్లి గ్రామం,వీపనగండ్ల మండలం,బండారు సుధాకర్ గౌడ్,బండారు సుధాకర్ గౌడ్

# ఆరోగ్యవంతమైన కార్మికుడి వల్లే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యం

### దినదినం క్షీణిస్తున్న సింగరేణి ప్రధాన ఆసుపత్రి సేవలు,నిర్లక్ష్యం వహిస్తున్న ఆసుపత్రి వర్గాలు.
### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నేతలు వంగా వెంకట్ ,రమణమూర్తి

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణికే తలమానికంగా ఉన్న ప్రధానాస్పత్రిలో సేవలు రోజురోజుకీ క్షిణిస్తున్నాయని, యాజమాన్యం కార్మికుల వైద్య సేవలకు పెద్ద పీట వేస్తున్నప్పటికీ ఆసుపత్రి వర్గాలు కార్మికుల రోగుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యాన్ని చూపుతున్నారని, ప్రధాన ఆసుపత్రికి వచ్చిన రోగులను పట్టించుకోకుండా వారికి స్ట్రేచర్ సౌకర్యం గాని వీల్ చైర్ సౌకర్యం గాని కల్పించకపోవడం మరీ దారుణమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్ , కార్పొరేట్ సెక్రటరీ యస్వీ రమణ మూర్తి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అంబులెన్స్ లో వైద్య సౌకర్యం కొరకు వచ్చిన రోగులకు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో లేని కారణంగా రోగి వెంట ఉన్నవారే వీల్ చైర్ లో గాని స్ట్రేచర్ పై గాని క్యాజువాలిటీలో ఉన్న డాక్టర్ దగ్గర గానీ వార్డుకు గాని తీసుకువెళ్లే పరిస్థితి దాపురించింది. గతంలో కూడా పేషంట్ల వద్ద యూరిన్ శాంపిల్ కలెక్ట్ చేసుకోవడానికి నైట్సాయిల్ లేకపోవడంతో రోగి యొక్క సంబంధికులే యూరిన్ శాంపిల్ ని కలెక్ట్ చేసి ల్యాబ్ కు పంపిన సంఘటనలు కూడా ఉన్నాయని వారన్నారు. కార్మికుల వైద్య సేవలకు, సంక్షేమానికి అదే విధంగా రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి చైర్మన్ యన్. బలరాం కార్మికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్ని డిపార్ట్మెంట్ల వారికి ఆసుపత్రి వారికి ఎంత చెప్పినప్పటికి కూడా ఆసుపత్రి వర్గాలు కార్మికుల పట్ల రోగుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, అలాగే ఐఎంఇకి పీఎంఇకి వచ్చిన కార్మికులను ఎలాంటి రోగాలు లేకపోయినా గాని వారికి బిపి షుగర్ ఇతర రోగాలు ఉన్నాయని చెప్పి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మళ్లీ పరీక్షలు చేయించుకొని రమ్మని తెలుపుతున్నారని, అక్కడికి వెళ్లి వచ్చిన వారికి ఎలాంటి రోగాలు లేవని తేలినప్పటికి వారికి సరైన సమయంలో ఫిట్



ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని, అంతేకాకుండా ఇక్కడ ట్రీట్మెంట్ చేయాల్సి ఉన్నప్పటికి చేయకుండా హాస్పిటల్ కి వచ్చిన రోగులందర్నీ రెఫరల్ పేరుతో బయటి ఆసుపత్రులకు పంపుతున్నారని, ఇక్కడ అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్స్ ని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు. దీంతో బయటికి వెళ్లిన కార్మికులకు మరి కార్పొరేట్ వైద్యులు సరైన వైద్యం చేయకుండా రోగి నుండి ఇతరత్రా ఫీజులు వసూలు చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్న గాని మరి ఈ ఆసుపత్రి వర్గాలు పట్టించుకోవడం లేదని, దాంతో కార్మికుల జీతాల నుండి తెలియకుండా కోతలు పడుతున్నాయని కార్మికులు గగ్గోలు పెడుతున్నారని,. తాజాగా నిన్న సెంట్రల్ వర్క్ షాప్ లో జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడిన జి రాజేశ్వర్రావు అనే కార్మికున్ని ప్రధాన ఆసుపత్రికి వెంటనే తరలించిన గాని ఆసుపత్రిలో అతన్ని రిసీవ్ చేసుకునే వారు లేక అతని వెంట ఉన్న సహఉద్యోగి క్యాజువాలిటీకి అతన్ని వీల్ చైర్ లో తీసుకెళ్లి డాక్టర్ కు చూపించి వైద్యం అందే విధంగా చూడడం జరిగింది. ఆసుపత్రిలో సేవలు ఇంత దారుణంగా ఉంటె మరి ఇలాంటి పరిస్థితి లో కార్మికుల ఆరోగ్యం ఎలా మెరుగుపడి మరి కంపెనీ నిర్దేశించిన బొగ్గు లక్ష్యం వైపు ఉత్పత్తి తీయడానికి ఎలా దోహదపడతారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో రిఫరల్ చేసిన పేషంట్లకు సరైన సమయానికి అంబులెన్స్ లు అందుబాటులో ఉండటం లేదు, గతంలో అంబులెన్సులు అందుబాటులో ఉండటం లేదని మేనేజ్మెంట్ దృష్టి తీసుకెళ్లినప్పటికి ఇంతవరకు అంబులెన్సును సమకూర్చక పోవడం ధారుణమన్నారు. మణుగూరు, ఇల్లందు ల నుండి అంబులెన్స్ లను తెప్పించి వాటిలో రోగులను పంపుతున్నారు. దీంతో అవి వచ్చేసరికి రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు, అంబులెన్స్ వచ్చేలోపే ప్రాణం ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇంకా హాస్పిటల్ అంతట అపరిశుభ్రం, కోతుల బెడద, కుక్కల బెడద, దొంగల బెడద, ముఖ్య మైన మందుల కొరత, అదే విధంగా డాక్టర్ల కొరత, ఆయాల కొరత నైట్సాయిల్ ల కొరత, ఫార్మసిస్టులు అదేవిధంగా మిగతా సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉండటంతో పెరుగుతున్న రోగులకు సరిపడా సిబ్బంది లేక అటు హాస్పిటల్ లో డాక్టర్లు అదేవిధంగా ట్రీట్మెంట్ కొచ్చిన రోగులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల శ్రేయస్సును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రి అధికారులు చొరవ తీసుకొని రోగులకు కార్మికులకు ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాలను సేవలను అందించుట ద్వారా సింగరేణి పరువు ప్రతిష్టలను కాపాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంలో నిన్న యాక్సిడెంట్కు గురైన జి రాజేశ్వరరావు ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు మరియు క్యాడరు పరామర్శించారు, పరామర్శించిన వారిలో కె. రాములు, సముద్రాల సుధాకర్, ఎస్. నాగేశ్వర్ రావు, ఎస్. రాము, సందేబోయిన శ్రీను, ఎస్.కె. హుమాయూన్, క్రిస్టోఫర్, నాగయ్య, బొంతు శ్రీను, రామ్ శంకర్, రవీందర్, లక్ష్మియః, తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన డాక్టర్లు

## కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): 24 గంటలు విధులు బహిష్కరిస్తూ నిరసన దిగిన డాక్టర్, ఐఎంఎస్ సిబ్బంది. మానుకోట జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైద్య కళాశాల విద్యార్థులు, విని వైద్యులు 24 గంటల విధులు బహిష్కరించారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి ర్యాలీ నిర్వహించి, కోటి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు భానోత్ నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ కోల్కత్తాలో ట్రైన్ డాక్టర్ బై హత్యాచారానికి నిరసనగా మహబూబాద్ డాక్టర్ల్ అందరూ రోడ్డునవెక్కడం, 24 గంటల ఓపి సేవలు బంద్ చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తా ట్రేని డాక్టర్ హత్య కేసులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. డ్యూటీలో ఉన్న డాక్టర్ని రేప్ చేసి అత్యాచారం చేయడం దారుణం. ఈ దేశంలో మహిళలను ఎంతగానో గౌరవిస్తారు కానీ, బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు గౌరవం కాదు కదా పట్టించుకునే వారే లేరు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ఇలాంటి ఘటనలు జరగడం, మనం స్వతంత్ర



భారతంలో ఉన్నామా లేక అజ్ఞానంలో ఉన్నామా, ఇలాంటి ఘటనలు పలుమార్లు జరుగుతూనే ఉన్న ప్రభుత్వాలకు చలనం రావట్లేదు. నిర్భయ దిశ చట్టాలలో అయేషా, శ్రీలక్ష్మి, ప్రియాంక రెడ్డి, మదనపల్లి చిన్నారిపై దాడి కేసులో ప్రభుత్వాలు చేసిన తీరును నిరసిస్తూ, ఇలాంటి ఎన్నో ఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం చట్టాలను ప్రతిష్టపరిచే విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మహిళా సంఘాలు, రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన ప్రభుత్వాలు కంటితోడుకు చర్యగా కొత్త చట్టాలను తీసుకొస్తున్నారు. ఆ చట్టాలతో ఒకరిద్దరిని శిక్షించి, చట్టాలు అమలు అయినాయని సంకలు గుద్దుకుంటున్నారు. నాడు దేశం మొత్తం అన్యాయం అయిపోయింది మహిళలకు రక్షణ లేని ఈ దేశంలో, ఈ ప్రభుత్వాలు రాజీనామా చేసి అవునత్యాన్ని చాటాలని డిమాండ్ చేస్తున్నం. మహిళా డాక్టర్ కి త్వరగా న్యాయం జరిగే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఈ కార్యక్రమంలో ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్లు, ఐఎంఏ జిల్లా సిబ్బంది, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, మెడికల్ కాలేజీ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యుల విషయంలో కేంద్రం సంచలనం

దేశంలో డాక్టర్లు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులతో కేంద్రం అప్రమత్తమైంది. విధుల్లో ఉన్న డాక్టర్లు, సిబ్బందిపై దాడి జరిగిన 6 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ శాఖ కోరింది. ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయించే బాధ్యత హాస్పిటల్, కాలేజీ చీఫ్ దే బాధ్యత అంటూ దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.

## జగన్ కు ప్రతిపక్ష నేత హోదా - తేల్చేసిన స్పీకర్..!!



**అమరావతి,:** ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కీలక వ్యాఖ్యలు చేసారు. గత ఐదేళ్లలో కొంతమంది రాక్షసుల చేతిలో ఏపీ రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. కూటమి పాలనతో తిరిగి రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అనుకుంటున్నామని అన్నారు. ప్రజలు మంచి తీర్పునిచ్చి పనిచేసే నాయకుడిని ఎన్నుకున్నారని తెలిపారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీ వేంకటేశ్వరస్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో కొంతమంది రాక్షసుల చేతిలో ఏపీ రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. తాను స్పీకర్ గా అందరికీ సమాన అవకాశాలిస్తానన్నారు అయ్యన్న. జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే మాట్లాడే అవకాశం ఇస్తానని తెలిపారు. జగన్ కి కూడా అవకాశమిస్తామని, అపోహలు పెట్టుకోవద్దని చెప్పారు. బయట మాట్లాడతానంటే తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రతిపక్ష హోదా అంశంపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. సభ కట్టుబాట్లు, పద్ధతులకు కట్టుబడి మాట్లాడితేనే అసెంబ్లీకి మర్యాద అని చెప్పారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. వాటిని ఉల్లంఘిస్తే మాత్రం తాను ఊరుకోబోనన్నారు. స్పీకర్ గా తన పరిధి మేరకు అలాంటివి జరక్కుండా చూస్తానన్నారు. సభా గౌరవాన్ని నిలబెట్టాల్సిన అవసరం ప్రతి సభ్యుడికి ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## బేషరతు మద్దతు ప్రకటించిన షర్మిల

**అమరావతి,:** కోల్‌కతలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దుమారం రేపుతోంది. రోజురోజుకూ దీని తీవ్రత పెరుగుతోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ దారుణానికి వ్యతిరేకంగా డాక్టర్లు, మెడికోలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు మరో మలుపు తిరిగాయి. ఈ నెల 9వ తేదీన ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో జూనియర్ డాక్టర్ ఒకరు మృతదేహమై కనిపించిన విషయం తెలిసిందే. శరీరంపై దుస్తులు లేని స్థితిలో ముఖం, చేతులపై తీవ్ర గాయాలతో మృతదేహం లభ్యమైంది. హత్య చేయడానికి ముందు ఆమె గ్యాంగ్‌రేప్‌కు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ అత్యాచారం, హత్యోదంతానికి నిరసనగా మెడికోలు, జూనియర్ డాక్టర్లు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేన్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 24 గంటల పాటు నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తోన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రుల్లో వైద్య సేవలు స్తంభించిపోయాయి. ఔట్ పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ఈ దారుణ ఘటనపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల స్పందించారు. మానవాళిపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మానవత్వానికి మాయని మచ్చగా పేర్కొన్నారు. వైద్య సిబ్బంది అంటే దేవదూతలతో సమానమని, అలాంటి వారిని భక్షించే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మహిళగా ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని వైఎస్ షర్మిల అన్నారు. హత్రాస్ ఉదంతం, కుల్దీప్ సింగ్ సెంగార్, ఆశారాం బాపూ, డేరా బాబా సాగించిన నేరాలను గుర్తు చేశారు. వారికి ప్రభుత్వాల రక్షణ కూడా అందిందని ఆరోపించారు. ఈ అత్యాచారాలు, హత్యల నుంచి మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు దోషులకు రక్షణ కవచంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు తమ రాజకీయ కుమ్ములాటలు పక్కన పెట్టాలని, విమర్శలు, ప్రతి విమర్శలకు ఇది సమయం కాదని షర్మిల సూచించారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలను తీసుకోవాల్సిన అవసరం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. నిర్భయ ఉదంతం తరువాత కాంగ్రెస్ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి యూపీఏ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. మహిళల భద్రతకు తగినన్ని నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మహిళల భద్రతకు 7,214 కోట్లు కేటాయించగా..అందులో 5,000 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున బేషరతుగా మద్దతు ప్రకటించారు. వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డాక్టర్లు, నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బందిలో నెలకొన్న భయాందోళనలు పోగొట్టేలా దోషుల పట్ల కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

## ప్రభుత్వం నుంచి స్వర్ణ భారత్ ట్రస్ట్ ఎలాంటి ఆర్థిక సహాయం తీసుకోవడం లేదు



**న్యూఢిల్లీ,:** నెల్లూరు జిల్లాలోని వెంకటాచలంలో గల స్వర్ణ భారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. గత 23 సంవత్సరాల క్రితం స్వర్ణ భారత ట్రస్ట్?ను ప్రారంభించాం.. హైదరాబాద్, విజయవాడలో కూడా స్వర్ణ భారత్ సేవలు అందిస్తోంది అని చెప్పుకొచ్చారు. ఎందరో యువతకు స్వయం ఉపాధికి చేయూతనిస్తోంది.. ఇప్పటి వరకూ లక్ష మంది శిక్షణ తీసుకున్నారు.. గ్రామీణ సాధికారతే లక్ష్యంగా ఈ ట్రస్ట్ పని చేస్తోంది అని ఆయన చెప్పుకొచ్చారు. ప్రభుత్వం నుంచి స్వర్ణ భారత్ ట్రస్ట్ ఎలాంటి ఆర్థిక సహాయం తీసుకోవడం లేదు అని పేర్కొన్నారు. కానీ ప్రజల కోసం ప్రభుత్వంతో కలిసి స్వర్ణ భారత్ ట్రస్ట్ పని చేస్తోంది అని వెంకయ్య నాయుడు వెల్లడించారు. కాగా, స్వర్ణ భారత ట్రస్ట్ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పని చేస్తోంది అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోంది.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు, అధికారులు, ఎంతో మంది ప్రజా ప్రతినిధులు ఇక్కడికి వచ్చి విద్యార్థులకు ఆశీస్సులులు అందించారు అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్య నాయుడు జీవితం అంకితం చేశారు.. గ్రామీణ భారతంలో సేవకు ఆయన అంకితమయ్యారని ప్రశంసలు కురిపించారు. అలాగే, స్వర్ణ భారత ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాలకు చేస్తున్న సేవలను గుర్తు చేసుకున్నారు.

## బీఆర్ఎస్ కీలక సమావేశం.. ప్రధాన చర్చ దేని గురించంటే




తెలంగాణ భవన్ లో కేటీఆర్, హరీష్ రావుల ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన రుణమాఫీపై ప్రధానంగా చర్చించారు. రుణమాఫీ కానీ రైతుల విషయంలో భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ఎన్టీవీతో మాట్లాడారు. రైతు రుణమాఫీపై ప్రధానంగా చర్చించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం పూర్తి రుణమాఫీ చేయడంలో విఫలమైందన్నారు. ప్రతి గ్రామానికి తిరిగి రుణమాఫీ కాని రైతులను కలుస్తామని చెప్పారు. ఇదే కాకుండా పూర్తి రుణమాఫీ చేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా.. నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. కాగా.. రుణమాఫీ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నినాదాలతో నిన్న (శుక్రవారం) అర్ధరాత్రి సిద్దిపేటలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం రుణమాఫీ చేసిందని..హామీ మేరకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రాజీనామా చేయాలంటూ పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ నేతలతో వాగ్వాదానికి దిగారు. అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి పంపించారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు హరీశ్ రావు క్యాంపు కార్యాలయంపై దాడి చేసి అక్కడున్న ఫ్లెక్సీల చింపివేశారు. ఈ ఘటనపై సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఫ్లెక్సీల చింపివేతపై హరీష్ రావు ట్వీట్ చేశారు. మాజీ మంత్రిపైనే దాడి చేస్తే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

# 9వ వార్డులో ప్రజల వద్దకు సిపిఐ

### ప్రజలందరూ సమస్యలతో స్వాగతం పలుకుతున్నారన్నారు
### సిపిఐ వార్డు బాట ప్రజా మాట 8వ రోజు కార్యక్రమంలో
### సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, వార్డు కన్వీనర్ మాలోతు రవీందర్



మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్**): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిపిఐ వార్డు బాట ప్రజామాట కార్యక్రమం శనివారం ఎనిమిదవ రోజుకు చేరుకున్నది. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు, వీలీల గ్రామం శనిగాపురంలో సిపిఐ నేతలు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ 9వ వార్డు కన్వీనర్ మాలోతు రవీందర్ మాట్లాడుతూ అధికారమున్న మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పాలక వర్గం, చైర్మన్ మరియు మెజార్టీ బి.ఆర్.ఎస్ కౌన్సిలర్లు ఉండి వార్డుల్లో అభివృద్ధి చేయలేదన్నారు. నాడు టిఆర్ఎస్ ఎంపీ, టిఆర్ఎస్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ మంత్రులు, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉండి మున్సిపాలిటీ నిధులు రాబట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. మున్సిపల్ టిఆర్ఎస్ పాలకవర్గం ఉండి చైర్మన్, కౌన్సిలర్లు వార్డుల్లో కనీసం సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు కనీస వసతులు ప్రజలకు కల్పించడంలో పురసేవలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎక్కడికి వెళ్లినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. విలీన గ్రామం శనిగాపురంలో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా మిషన్ భగీరథ నల్లాలు పైపులైన్లు వేయలేదన్నారు. ఏ గల్లీకి పోయినా కనీసం సిసి డ్రైనేజీ కూడా లేదన్నారు అధికారం ఉండి బిఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క రోజైనా టిఆర్ఎస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి నిధులు అడిగారా నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దగ్గరికి వెళ్లి నిధులు అడిగారా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు అందించి అభివృద్ధి చేయాలని, సిపిఐ నేతలు వెళుతుంటే ప్రజలందరూ సమస్యలతో స్వాగతం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల రవీంద్రయ్య, గంట వెంకన్న, సంతోష్, అబ్బాస్, మహమ్మద్, విలీన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రుణమాఫీ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
### రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా పరిష్కారానికి చర్యలు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్**): కొత్తగూడెం కలెక్టరేట్ : రైతు రుణమాఫీ లో భాగంగా మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటివిడత రుణమాఫీలో 28,801 మంది రైతులకు 136 కోట్ల 64 లక్షల 86 వేల 132 రూపాయలు, రెండో విడతలో 17309 మంది రైతులకు 147 కోట్ల 33 లక్షల 79 వేల 632 రూపాయలు, మూడో విడుతలో 11873 రైతులకు 131 కోట్ల 36 లక్షల 18 వేల 568 రూపాయలు రుణమాఫీ నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంమరియు సహకార శాఖ పంట రుణాలు రుణ మాఫీ 2024 ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారానికి మార్గదర్శకాలు సూచనలను కలెక్టర్ ప్రకటించారు .1. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు/ సహకార సంఘాల రుణాకు మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారు. 2. ఫిర్యాదుల యొక్క అన్ని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా సిఎల్‌డబ్యూ పోర్టల్ (www.clw.telangana.gov.in)లో రైతు సమాచార పత్రాన్ని యాక్సెస్ చేయాలి మరియు రైతు సమాచార పత్రం (రైతు సమాచార పత్రం) కాపీని రైతుతో పంచుకోవాలి. 3. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు నుండి ఆధార్ కార్డు కాపీని పొందాలి, పోర్టల్‌లో సరైన ఆధార్ అప్‌లోడ్ చేయాలి. ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని సేకరించి అప్‌లోడ్ చేయాలి. 4. కుటుంబాలు ఇంకా నిర్ణయించబడని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు ఇంటిని సందర్శించి, రైతు వెల్లడించిన ఆధార్ కాపీలు, కుటుంబ సభ్యుల సంఖ్యను తప్పనిసరిగా సంగ్రహించాలి. కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారులు ద్వారా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. 5. రైతుకు రైతు పాస్‌బుక్ లేని సందర్భాల్లో, రైతు నుండి పొందిన తర్వాత దానిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. 6. ఆధార్‌లో పేరు మరియు లోన్ ఖాతాలో పేరు మధ్య లోపాలు లేదా అసమతుల్యత ఉన్న సందర్భాల్లో, రుణం తీసుకున్న వ్యక్తి యొక్క గుర్తింపును ఏర్పాటు చేయాలి మరియు రుణం తీసుకున్న వ్యక్తి యొక్క సరైన ఆధార్ నంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. 7. అసలు మరియు వడ్డీ మొత్తంలో సరిపోని పక్షంలో, రైతు నుండి ఒక దరఖాస్తును తీసుకుని, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. నిర్ధారణ మరియు దిద్దుబాటు కోసం అదే సంబంధిత బ్యాంకుకు పంపబడుతుంది. 8. పై కార్యకలాపాలలో పోర్టల్‌లో నవీకరణ ఉంటుంది కాబట్టిబీ పోర్టల్ త్వరలో నవీకరించబడిన తర్వాత ప్రస్తుత ప్రాతినిధ్యాలు మరియు పత్రాలను సేకరించి అప్‌లోడ్ చేయవచ్చు.

# సీతారామ ప్రాజెక్టు నీటిని బయ్యారం చెరువుకు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి

### అఖిలపక్ష పార్టీల డిమాండ్.





బయ్యారం(**గౌతమ్ న్యూస్**): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని దొరన్న విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గౌని ఐలయ్య .మండ రాజన్న లు మాట్లాడుతూనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16న శంకుస్థాపన చేసి హామీ ఇచ్చిన ప్రకారం రోల్లపాడు చెరువు. బయ్యారం చెరువులను రిజర్వాయర్స్ గా మార్చి ఏజెన్సీ ప్రాంతాల వ్యవసారంగానికి నీ లందిస్తానని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు కాలయాపన చేసి చివరికి సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ ప్రాంతాలకు అందించకుండా. అన్యాయం చేశాడని అన్నారు. కెసిఆర్ రోల్లపాడు చెరువులో శిలాఫలకం. భక్త రామదాసు ప్రాజెక్టు శిలాఫలకం ఒకే రోజున శంకుస్థాపన చేశారు. భక్త రామదాసు ప్రాజెక్టు 11 నెలల్లో పూర్తి చేసిన ప్రభుత్వం తొమ్మిదేళ్లు గడిచిన సీతారామ ప్రాజెక్టు పనులకు అతిగతి లేకుండా పోయింది. సీతారామ ప్రాజెక్ట్ నుండి నాగార్జునసాగర్ ఆ యకట్టుప్రాంతం పాలేరుకు.అక్కడి నుంచి ఆంధ్రకు నీళ్లు పంపించే విధంగా ఉన్న కాలులను ఆగమేగాల మీద పూర్తి చేయడం ట్రైల్ రన్ చేయడం చూస్తే ఏజెన్సీ మండలాలపై. ఆదివాసి ప్రజలపై ఉన్న వివక్ష త. బయట ప్రాంతాలకు నీటి తరలింపు పై ఉన్న ప్రేమ అర్థం చేసుకోవచ్చని వారన్నారు. అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత డిజైన్ని అమలు చేయకుండా. రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా .బయ్యారం చెరువుని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా ఉన్న డిజైన్ మార్చి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసింది. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ మండలాల వ్యవసాయ భూములకు అందిస్తారని ఆశపడ్డ ఏజెన్సీ ప్రజలకు నిరాశే మిగిలింది. మొదటి డిజైన్ ప్రకారంగా రోల్లపాడు చెరువు. బయ్యారం చెరువులను రిజర్వాయర్లుగా మార్చి ఏజెన్సీ మండలాలకు నిరం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగావిజ్ఞాపన పత్రాలను కూడా ఇవ్వకుండా వామపక్షాల నాయకులను ఉద్యమకారులను అక్రమంగా నిర్బంధించడం జరిగింది. ఇల్లందులో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి దుర్భాషలాడి కొట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలన ప్రజల కనీస హక్కులను కూడా గౌరవించకుండా హరించివేయడమేనని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పాత డిజైన్స్ ప్రకారం రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా .బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తూ ఏజెన్సీ మండలాల వ్యవసాయ భూములకు నీ అందించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఏజెన్సీ మండలాల ప్రజల కోపాగ్నికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా. బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తూ ఏజెన్సీ మండలాల భూములకు సాగునీరు అందించేంతవరకు ఐక్యంగా సమరసిల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జడ సత్యనారాయణ. వై యాకన్న. నామ బాబురావు రామచంద్రుల మురళి. తోకల వెంకన్న. కొడుమూరి నాగేశ్వరరావు. మెరుగుమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై పోరుకు సిద్ధమైన టిఆర్ఎస్!!

### పోరుబాట పట్టిన గులాబి దళం!!
### రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధం!!







నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్**): ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిదని ఇంతకు నిరసనగా రాష్ట్రంలోని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలకు సిద్ధమైనట్లు తెలుస్తుంది, గత ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామని ఏకకాలంలో ఇలాంటి షరతులు లేకుండా ఒకేసారి ఆఫీస్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రాను రాను మాట తప్పి రైతులను నట్టేట ముంచిందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజల్లోకి ప్రతి ఇల్లు ప్రతి గడప తట్టి రుణమాఫీ పై ప్రజాభిప్రాయ సేకరణ రైతుల దగ్గర స్వయంగా రుణమాఫీలో జరిగిన మోసాల గురించి టిఆర్ఎస్ పార్టీ పూర్తి నివేదికలను సిద్ధం చేయడానికి సిద్ధమైనట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది, బ్యాంకు అధికారుల లెక్కల ప్రకారం గత డిసెంబర్ నాటికి మొత్తం 49,500 కోట్లు రుణమాఫీకి నిధులు కావాలని నివేదిక ఇచ్చినప్పటికి ప్రభుత్వం బ్యాంకు అధికారుల నివేదికలను కప్పిపుచ్చి చివరకు 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి అవసరం ఉంటుందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారని కానీ మూడు విడుదలలో చేసిన రుణమాఫీలో కేవలం 17, 933 కోట్లు మాత్రమే మాఫీ చేయడం పట్ల టిఆర్ఎస్ పార్టీ అధికార పార్టీ పైన భగభగ మండుతుంది, మాయమాటలతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో తమ బండారం బయటపడిందని తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి 2 లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో అందరికీ సంపూర్ణంగా చేస్తామని చేయకపోతే రాజీనామా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చివరకు రుణమాఫీలో ఈ రాష్ట్ర రైతాంగానికి అధోగతి పాలు పట్టించడానికి టిఆర్ఎస్ పార్టీ తీవ్రమైన విమర్శలు చేస్తుంది, మూడు విడతలుగా మాఫీ చేసిన రుణంలో మొదటి పిడతలు 11, 50,193 లక్షల మంది రైతులకు 6,098,93 కోట్లు మాఫీ కాగా రెండవ విడతల్లో 6,40,8243 లక్షలమంది రైతులకు 6,190,01 ఓట్లు మాఫీ అయ్యాయి, చివరి విడుద ఆగస్టు 15న 4,46,832 లక్షల మంది రైతులకు గాను 5,644,24 మాఫీ చేశారు, ఈ విధంగా కేవలం 22 లక్షల మంది రైతులకు 17వేల 933 కోట్లు మాత్రమే రుణమాఫీ కింద మాకు చేసిందని ప్రభుత్వం లెక్కల ప్రకారం 31 వేల కోట్లు ఎక్కడ ఉన్నాయని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తుంది, రుణమాఫీ చేయలేని ప్రభుత్వం అనేక షరతులు కండిషన్ల పేరుతో రైతుల సంఖ్య తగ్గించి భారాన్ని తగ్గించుకున్న అందరికీ స్పష్టంగా అర్థమవుతుందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు, అంతేకాక 2 లక్షల రూపాయల పైన ఎంత రుణం ఉన్న రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు లక్షల పంట రుణం కంటే ఎక్కువ ఉన్న రైతులకు మాఫీ చేయకుండా కేవలం రెండు లక్షల రూపాయల వరకు అది కూడా సగానికి సగం రైతులను కుదించిందని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తుంది, ప్రభుత్వం మాత్రం ప్రతి ఒక్కరికి పంట రుణమాఫీ చేస్తామని మాఫీ కానీ రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తుల స్వీకరించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ప్రకటిస్తుంది, కానీ టిఆర్ఎస్ పార్టీ మాత్రం రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం దగా కుట్ర బయట పెట్టడానికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి ఆ తర్వాత జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడానికి సిద్ధమైంది, అంతేకాక రెండు రోజుల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆ పార్టీ పిలుపునిచ్చింది, ప్రతి ఒక్కరికి రుణమాఫీ ఎవరకి టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది, మొత్తం మీద రుణమాఫీ విషయంలో టిఆర్ఎస్ పార్టీ అడుగు ముందుకు వేస్తూ రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధం కావడం తో రాష్ట్ర రైతంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గడ్డికాలం ఎదురీత తప్పదని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,



## అధికారుల తప్పుకు సారీ చెప్పిన నారా లోకేష్..!



**అమరావతి,:** ఏపీలో ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కీలకంగా మారిన మంత్రి నారా లోకేష్ తనదైన శైలిలో పనిచేస్తూ, చేయిస్తూ కనిపిస్తున్నారు. ప్రభుత్వంలో దాదాపుగా నంబర్ టూగా ఉన్న నారా లోకేష్.. చిన్న చిన్న అంశాల విషయంలోనూ చురుగ్గా స్పందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. అంతే కాదు తనవైపు నుంచి తప్పుంటే ఎలాంటి భేషజాలు లేకుండా దాన్ని అంగీకరించేందుకు సైతం సిద్ధంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఎదుటివారికి క్షమాపణలు చెప్పేందుకూ సిద్ధమవుతున్నారు. ఇంతకీ విషయం ఏంటంటే.. ఏపీలో మురుగునీటి సమస్యపై ప్రజాదర్బార్లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీన్ని లోకేష్ సదరు శాఖకు పంపారు. అయితే సమస్య పరిష్కారం కాకుండానే అయినట్లు అధికారులు ఫిర్యాదు దారుకు మెసేజ్ పంపేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన సదరు ఫిర్యాదుదారు తిరిగి లోకేష్ కు ఎక్స్ లో ఈ విషయం తెలిపారు. ఫిర్యాదు చేస్తే పరిష్కారం కాకుండానే అయినట్లు అధికారులు మెసేజ్ పంపినట్లు లోకేష్ ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. దీనికి మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తన ప్రభుత్వంలో సదరు శాఖ తరఫున లోకేష్ ఫిర్యాదు దారుకు క్షమాపణలు చెప్పారు. త్వరలోనే తన టీమ్ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వేగంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.తద్వారా తనవైపు నుంచి తప్పు జరిగిందని అంగీకరించడమే కాకుండా పరిష్కారం చేస్తానని కూడా హామీ ఇవ్వడంతో లోకేష్ మరో మెట్టు పైకి ఎదిగినట్లయింది. గతంలోనూ తమ ప్రభుత్వంలో ముందస్తు నిర్బంధాలు, హౌస్ అరెస్టులు ఉండవని చెప్పాక కూడా పోలీసులు అత్యుత్సాహంతో కమ్యూనిస్టు నేతలను అరెస్టు చేసినప్పుడు కూడా లోకేష్ ఇలాగే వారిని క్షమాపణలు కోరారు.

## మెట్రో ప్రయాణీకులకు బంపరాఫర్ - ఇక నేరుగా..!!



**హైదరాబాద్, :** హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. నగరంలో పెరుగుతున్న ఆక్యుపెన్సీకి తగినట్లుగా మరింతగా సౌకర్యాల కల్పన పైన ఫోకస్ చేస్తోంది. ప్రయాణీకుల సంఖ్యతో పాటుగా ఆదాయ వనరులను పెంచుకొనే మార్గాలను అన్వేషిస్తోంది. ఇందు కోసం బెంగళూరు మెట్రో అనుసరిస్తున్న విధానాలను అమలు చేయాలని భావిస్తోంది. త్వరలోనే ఈ మేరకు హైదరాబాద్ మెట్రో ప్రయాణీకుల కోసం కొత్త నిర్ణయాలను ప్రకటించనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణీకులకు సదుపాయాలు పెంచుతూనే ఆదాయం పెంపు కోసం కసరత్త చేస్తోంది. అందులో భాగంగా నగరంలోని ప్రధాన పాయింట్ల నుంచి నేరుగా మెట్రో స్టేషన్ల వద్దకే బస్సు సర్వీసు ను అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తోంది. ఈ విధానం కారణంగా మెట్రో ప్రయాణీకులకు మరింత వెసులుబాటు కలుగుతుందని అంచనా వేస్తున్నారు. బెంగళూరులో మెట్రో ఫీడర్ బస్సు సర్వీసు పాయింట్లను కొనసాగిస్తున్నారు. మెట్రలో రోజు వారి ప్రయాణీకుల సంఖ్య...ప్రధానంగా ఏ కేటగిరీకి చెందిన వారు ప్రయాణం చేస్తున్నారనేది మెట్రో లెక్కలు సిద్దం చేసింది. వీరి కోసం బస్సు సర్వీసు పాయింట్లను పెంచటం ద్వారా మరింతగా ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుందని భావిస్తోంది. బెంగళూరులో ఈ తరహాలో ఫీడర్ బస్సు సర్వీసు ప్రారంభానికి ముందు తరువాత వచ్చిన మార్పుల పైన హైదరాబాద్ మెట్రో అధ్యయనం చేసింది. దాదాపు 50 శాతం మేర ప్రయాణీకుల సంఖ్య పెరిగినట్లు గుర్తించిరి. దీంతో మెట్రోకు ఆదాయం సైతం పెరిగింది. ఈ తరహా విధానమే హైదరాబాద్ లో అమలు దిశగా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. త్వరలోనే అధికారికంగా నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## అగ్గిపెట్ట హరీష్ రావు- రవ్వంత రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, :** సిద్ధిపేట్‌లో కలకలం చెలరేగింది. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి శాసన సభ్యుడు, మాజీ మంత్రి టీ హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై అర్ధరాత్రి దాడి చోటు చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా ఈ దాడికి పాల్పడ్డారు. ఆఫీస్‌ను ధ్వంసం చేశారు. ఫలితంగా- స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతు రుణమాఫీ పథకం అమలు వ్యవహారం దీనికి కారణం అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. ఆగస్టు 15వ తేదీ నాటికి సంపూర్ణంగా రైతుల రుణాలను మాఫీ చేయగలిగితే తాను పదవికి రాజీనామా చేస్తానంటూ గతంలో హరీష్ రావు ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్టుగానే- మూడు విడతల్లో సంపూర్ణ రుణమాఫీ పథకాన్ని అమలు చేసింది తెలంగాణ సర్కార్. రెండు లక్షల రూపాయలలోపు రుణాలను మాఫీ చేసింది. పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్న రైతులకు దీన్ని వర్తింపజేసింది. ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన బహిరంగ సభ ద్వారా మూడో విడత రుణమాఫీ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చెప్పినట్టుగానే తమ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేసిందని, హరీష్ రావుకు దమ్ము ఉంటే వెంటనే రాజీనామా చేయాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. దీనికి అనుగుణంగా ఆయన సొంత నియోజకవర్గం సిద్ధిపేట్, హైదరాబాద్ సహా రాష్ట్రంలో పలు చోట్ల ఫ్లెక్సీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. హరీష్ రావు రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తోన్నారు. ఈ క్రమంలో వాళ్లు మరో అడుగు ముందుకు వేశారు. సిద్ధిపేట్‌లో గల హరీష్ రావు అధికారిక క్యాంప్ కార్యాలయంపై దాడికి దిగారు. ధ్వంసం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ ఘటన చోటు చేసుకుంది. తాళాలను పగులగొట్టి ఆఫీస్‌లోకి దూసుకెళ్లారు. ఫర్నిచర్, కుర్చీలను విరగ్గొట్టారు. క్యాంప్ కార్యాలయం అని రాసివున్న భారీ బోర్డును పీకి పక్కనపడేశారు. దీనికి కౌంటర్‌కు దిగారు బీఆర్ఎస్ నాయకులు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తప్పాడంటూ భారీగా ఫ్లెక్సీలు, పోస్టర్లను ఏర్పాటు చేశారు. రైతు రుణాల మాఫీ అరకొరగానే అమలు చేశారంటూ ఎదురుదాడి చేస్తోన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను తెరపైకి తీసుకొచ్చారు. 40,000 కోట్ల రూపాయల మేర రైతుల రుణాలను మాఫీ చేస్తానంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఆ మొత్తాన్ని సగానికిపై కుదించారంటూ ధ్వజమెత్తుతున్నారు. రుణ మాఫీ చేసింది 17,000 కోట్ల రూపాయలు మాత్రమేనంటూ విమర్శలు గుప్పిస్తోన్నారు. ఈ వివరాలతో కూడిన పోస్టర్లను హైదరాబాద్ సహా పలు చోట్ల ఏర్పాటు చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..
## ఏపీలో ఈ జిల్లాల్లో కుండపోత సూచన

**అమరావతి,:** వాయవ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు ఆనుకుని ఉన్న ప్రాయితాల




మీద అల్పపీడనం కొనసాగుతోంది. ఈ అల్పపీడనం రానున్న రెండు రోజుల్లో తీవ్ర అల్పపీడనంగా మారేఅవకాశం వుందని ఆంచనా వేస్తున్నారు. తదుపరి రెండు రోజుల్లో వాయుగుండంగా బలపడనుంది. అనంతరం.. బెంగాల్, జార?ండ్ పరిసర ప్రాంతాల మీదుగా ప్రయాణించే అవకాశాలున్నాయి. ఏపీలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి, కృష్ణా, ఏలూరు, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, కర్నూలు, పల్నాడు, నంద్యాల, శ్రీసత్యసాయి, అనంతపురం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ, కోనసీమ, కాకినాడ, ఉభయ గోదావరి, ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సూచించింది. శనివారం కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే సూచనలున్నాయని అధికారులు తెలిపారు. రాబోయే రెండు రోజులు కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయని వెల్లడించారు. వాయుగుండం తేమగాలుల్ని తీసుకుపోవడం వల్ల మరో మూడు రోజుల పాటు ఉక్కపోత కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు.

# "కడిగిపారేయడమే" కాదు..!




'అయినా మనిషి మారలేదు ఆతని కాంక్ష తీర లేదు' ఎర్రకోట బురుజుల నుండి మోడీ ఉపన్యాసం విన్నవారికి గుండమ్మ కథలోని పై పాట గుర్తుకురాక మానదు. 'కడిగిపారేయడానికి' 98 నిమిషాలు వాడుకున్నాడని మోడీని ఆకాశానికి ఎత్తిన ఒక సంపాదక 'మాన్యుడు' సెంచరీ మిస్ చేసినందుకు 'అభిమానుల' తరపున ఒకింత వగచాడు. ఈ ప్రహసనాన్ని చూసిన ఎవరైనా ఆశ్చర్యపోకమానరు. ఎందుకంటే ఎర్రకోట ఉపన్యాసంలో 'కడిగిపారేసిన'దానికంటే కప్పిపెట్టేసినవే ఎక్కువ. సుమారు పాతికేళ్ల సరళీకృత ఆర్థిక విధానాల అమలు తర్వాత, మిగతా దేశాల్లాగే మన దేశంలోనూ ప్రజల్లో అసంతృప్తి విస్తరిస్తున్న దశలో దాన్ని కంట్రోల్ చేయగల శక్తిమంతుడు కావాలి. దాంతోపాటు దేశ కార్పొరేట్ల సేవలో తేడా రాకుండా చూడాలి. 'సరైన' సమయంలో 'సరైన' వ్యక్తిని ఆరెస్సెస్ తన అంబులపొదిలో నుండి దేశం మీదికి వదిలింది. దశాబ్దంకిపైగా భారత గుత్త పెట్టుబడికి ముద్దుబిడ్డగా సాకబడి, ట్రయిన్ చేయబడ్డ వ్యక్తిని గుజరాత్ నుండి ఢిల్లీకి దిగుమతి చేసుకున్నారు. ఆ విధంగా ప్రారంభమైన మోడీ ప్రస్థానంలో.. మొన్న స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఎర్రకోట నుండి పదకొండవసారి మారుమ్రోగిన ఉపన్యాసం గురించే నేటి చర్చంతా! మొన్నటి లోక్సభ ఎన్నికల తర్వాత మోడీని పరిస్థితులు మార్చేస్తాయని ఆనందించిన అల్ప సంతోషులున్నారు. ఒక చంక కింది పోటీ కర్ర తెలుగుదేశమని, మరో చంక కింద జేడీ(యూ) కర్ర ఉందని, ఈ రెండూ 'సెక్యులర్ పార్టీలనీ మోడీ ఆటలు సాగనీయరని చప్పట్లు కొట్టినవారున్నారు. కానీ ఎటువంటి శషభిషలకు తావు లేకుండా ఆరెస్సెస్ ఎజెండాను తన ఎర్రకోట ఉపన్యాసంలో జాగ్రత్తగా ప్రస్తావించారు ఈ ఆరెస్సెస్ మాజీ ప్రచారక్. మోడీ కప్పిపెట్టిన అంశాలను ఒక్కొక్కటిగా విప్పిచూస్తే.. ఇప్పటిదాకా దేశంలో ఉన్నది మతతత్వ సివిల్ కోడ్ అట! ఆ మాట సుప్రీంకోర్టు కూడా ఒప్పుకుందట! అది ఎప్పుడో, ఎక్కడో ఆయన చెప్పరు. పైగా నేషనల్ లా కమిషన్ తన 21వ సంప్రదింపుల పత్రంలో వివక్షపూరితంగా ఉన్న చట్టాలను సరిచేస్తే చాలని, ఉమ్మడి పౌరస్మృతి అవసరం నేడు లేదని స్పష్టంగా చెప్పింది. దీని గురించి మోడీ చెప్పరు. ఇప్పటికే ఉత్తరాఖండ్లో అమల్లోకొచ్చిన ముస్లిం మైనారిటీలపై సాగే వివక్షపై ఆయనేమీ చెప్పరు. దాని స్థానంలో లౌకిక సివిల్ కోడ్ తెచ్చే పనిలో తన సర్కారుందట! తాను తేదల్చుకున్న 'ఉమ్మడి పౌరస్మృతి'కే చక్కెర పూసి ఎన్డీయే కూటమి భాగస్వాములతో మింగించే ప్రయత్నం చేయడమే కదా ఇది!? తరచూ ఎన్నికలు జరిగితే దేశాభివృద్ధికి అడ్డంకి కాబట్టి, లోక్సభకూ రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరుపుతారట! ఒకే దేశం, ఒకే ఎన్నికలు నినాదాన్ని ఈ విధంగా చెప్పారు మోడీ. ఇది భారతదేశ ప్రజాస్వామ్య పునాదుల మీదే గొడ్డలివేటు. పెట్టుబడిదారుల ప్రాపకంతో బతికే పార్టీలకు, మొన్నటి ఎలక్టోరల్ బాండ్లలో వేల కోట్లు పోగేసుకున్న పార్టీలైతే పంచాయతీల నుండి లోక్సభ సీట్ల వరకు పోటీ చేసే స్తోమతుంటుంది. తప్ప మిగిలిన వారికి అసాధ్యం. ఆయా రాష్ట్రాల్లో స్థానిక పరిస్థితుల్లో పార్టీలు చీలిపోతూంటాయి. ప్రభుత్వాలు కూలిపోతూంటాయి. 'ఒకే ఎన్నిక' అంటే ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఆ ప్రభుత్వాలను స్థిరంగా నిలబెట్టేస్తారా? ఓనం కాలంలో కేరళలో, దుర్గాపూజా కాలంలో దేశ తూర్పు భాగంలో, దసరా, సంక్రాంతి రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించగలరా? దేశం, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు భారతదేశంలో నిర్వహించడం అసాధ్యం. మోడీ అవినీతిపై పోరాడుతున్నారట! దేశం ఆయన వెంట నడవాలట! వాస్తవమేమంటే అవినీతి మరకలున్న వారు బీజేపీలో చేరితే పరిశుద్ధులౌతున్నారు. చాంతాడంతున్న ఈ లిస్టు చూసి దేశం నవ్వుకుంటోంది. మోడీ 'అవినీతి వ్యతిరేక' పోరాటం దాంతో ఆగలేదు. ఎన్నో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు - కూలిపోతున్న టన్నెల్స్, విరిగిపడుతున్న విమానాశ్రయాలు, కొట్టుకుపోతున్న జాతీయ రహదారులు, లీకవుతున్న కొత్త పార్లమెంటు, అయోధ్య రామమందిరం వంటివి ఎన్నో ఉన్నాయి. ఇదంతా అవినీతి వల్ల కాదా మోడీ మహాశయా? మీరు పోరాడేది ఏ అవినీతి మీదో దేశ ప్రజలకు చెప్పగలరా? అదానీకి వ్యతిరేకంగా జరిగే ఏ వ్యవహారమైనా విదేశీ కుట్రలో భాగమేనన్న మోడీ సెబీ చీఫ్పై ఈగ వాలకుండా చూసుకోమని చెప్పడం దాన్ని మన సంపాదక పెద్ద రాయడం ఈయన మోడీ ఒళ్లోనే ఉన్నాడని చెప్పకనే చెప్పాడు. బంగ్లాదేశ్లో హిందూ మైనారిటీలపై జరిగే దాడుల గురించీ, ఆలయాలపై దాడి గురించి మోడీ ప్రస్తావించిన అంశాలు కచ్చితంగా దేశ ప్రజలందరూ మద్దతు నివ్వాల్సినవే. కాని మన దేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలపై జరిగే దాడుల మాటేమిటి? కూలబడుతున్న చర్చీలు, మసీదుల మాటేమిటి? మాన్యశ్రీ సంపాదకుల వారు మోడీ శకంలో ఏ పొరుగు దేశంతో సుహృద్భావ సంబంధాలున్నాయో శెలవిచ్చి ఉంటే సంతోషించి ఉండేవారం. దేశంలో జరిగే విషయాలను పాఠకులకు వివరించడం పత్రికల ప్రధాన కర్తవ్యం. మరీ ముఖ్యంగా సంపాదకీయాల విధి. గోడీ మీడియాలో అంతర్భాగమైపోతే మరో కిరాయి రచయిత పెరిగారనుకోవడం తప్ప ఏం చేయగలం

# మహిళా రిజర్వేషన్ చట్టం హుళక్కేనా



'డీ లిమిటేషన్ చట్టం -2002' ప్రకారం 2026లో డీలిమిటేషన్ ప్రక్రియను మొదలు పెట్టాలంటే జనగణన చేయాలి. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2024ః2025 బడ్జెట్‌లో కేటాయించిన రూ.1,309.46 కోట్ల పద్దులను చూస్తే మోదీ ప్రభుత్వానికి ఈ సంవత్సరం కూడా జనాభా గణన పక్రియను పూర్తిచేయాలనే ఉద్దేశం ఏ కోశానా లేదనే విషయం ప్రస్ఫుటంగా అర్థమవుతున్నది. దేశంలో జనాభా గణన చేయాలంటే పెద్ద మొత్తంలో నిధులు అవసరం అవుతాయి. కానీ కేంద్ర బడ్జెట్‌లో ఆ మేరకు నిధులు కేటాయించకపోవడమే అందుకు ఉదాహరణ. జనాభా గణన ప్రక్రియ పూర్తి కాకుండా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ జరగటమనేది అసాధ్యం. అయితే డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్న మరో చట్టం మహిళా రిజర్వేషన్లు. ఈ బిల్లు ఆమోదం సులభమైనా దాని అమలు డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్నది. డీలిమిటేషన్ అనేది రాజ్యాంగబద్ధమైన కార్యక్రమం. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం దీన్ని చేపడతారు. ప్రతి పదేళ్ళకోసారి జరిగే జనగణన ప్రక్రియ తర్వాత డీలిమిటేషన్ జరగాలి. డీలిమిటేషన్ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇది తాత్కాలిక కమిషన్ కాబట్టి ఇందులో శాశ్వత ఉద్యోగులంటూ ఎవరూ ఉండరు. అందుకే పదవీ విరమణ పొందిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి దీనంతటికి సారథ్యం వహిస్తారు. దేశంలోని అన్ని గ్రామాలు, జిల్లాల వారీగా ఆయా రాష్ట్రాల జనాభా గణాంకాలను సేకరించి, అధ్యయనం చేసి ఈ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి తన ప్రాథమిక నివేదికను సమర్పిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం ఐదేళ్ళ సమయం పడుతుందని గత అనుభవాలు చెప్తున్నాయి. అయితే పెరిగిన సాంకేతికత వల్ల ఇప్పుడు అంత సమయం పట్టకపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నప్పటికీ అది కొంచెం అనుమానాస్పదమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. డీలిమిటేషన్ కమిషన్ తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందంటే దాన్ని పార్లమెంటు కూడా మార్చలేదు. దానిని తప్పుబడుతూ ఎవరైనా కోర్టుకు వెళ్లినా చెల్లదు. డీ లిమిటేషన్ కమిషన్ ఏది చెప్తే అదే చట్టం, అదే శాసనం. స్వాతంత్ర్యానంతరం దేశంలో ఇప్పటివరకు నాలుగుసార్లు (1952, 1963, 1973, 2002) మాత్రమే డీలిమిటేషన్ జరిగింది. 2002లో తెచ్చిన రాజ్యాంగ సవరణ ప్రకారం- నియోజకవర్గాల పునర్విభజన మళ్లీ 2026లో చేపట్టాల్సి ఉన్నది. అయితే కేంద్ర ప్రభుత్వం జనగణన ప్రక్రియ మొదలుపెడితే కులగణన ప్రక్రియను కూడా చేపట్టాలనే డిమాండ్ రాష్ట్రాల నుంచి వ్యక్తమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే కులగణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదు. అందుకే జనగణన ఆలస్యమవుతున్నది. దానితో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తవుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి. అది పూర్తయితేనే మహిళలకు రిజర్వేషన్ల చట్టం అమలు నోచుకుంటుంది. లేకుంటే ఆ చట్టం మహిళలకు అందని ద్రాక్షే అవుతుంది. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 26(1) ప్రకారం తెలంగాణలో 34, ఆంధ్రప్రదేశ్‌లో 50 అసెంబ్లీ సీట్ల సంఖ్య కూడా పెరగాలి. రాష్ట్ర విభజన అయిననాటి నుంచి అసెంబ్లీ సీట్ల పెంపునకు కేంద్రం సుముఖంగా ఉందంటూనే కాలయాపన చేస్తున్నది. డీలిమిటేషన్ కారణంగా అటు మహిళా రిజర్వేషన్ల చట్టం, ఇటు అసెంబ్లీ సీట్ల పెంపు ప్రక్రియలు పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ ఉదాసీనతను తెలియజేస్తున్నది. ఈ విషయమై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నేను పలుసార్లు ప్రధాని మోదీని కలవడం కూడా జరిగింది. కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ వల్ల పారదర్శకత పెరిగి పార్లమెంటు సీట్ల సంఖ్య పెరుగుతుందని, తద్వారా మహిళా చట్టసభ్యుల సంఖ్య ఇటు పార్లమెంట్‌లో, అటు అసెంబ్లీలో గణనీయంగా పెరుగుతుందని చెప్తున్నది. కానీ, వెంటనే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమల్లోకి తీసుకువస్తేనే ఆ ఫలాలను మహిళలకు త్వరగా అందించవచ్చు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ వైఖరిని చూస్తుంటే అది ఇప్పట్లో జరిగే అవకాశమైతే కనిపించట్లేదు. గతంలో ప్రవేశపెట్టిన డ్రాఫ్ట్ బిల్లులో ఇలా డీలిమిటేషన్‌తో ముడిపెట్టలేదు. ఇప్పుడే ఎందుకు ఇలా అన్నదాన్నిబట్టి ప్రస్తుత ప్రభుత్వ చిత్తశుద్ధిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో రిజర్వేషన్ చట్టం అమలు చేస్తామనటం పోస్ట్‌డేటెడ్ చెక్కువంటిదని చెప్పక తప్పదు. ఇక చట్టంలో ఓబీసీ రిజర్వేషన్లకు అవకాశం లేకపోవటం మరో వివాదానికి తెర లేపటమే. ఈ చట్టం వల్ల బీసీ వర్గాలకు నష్టం జరుగుతుందని కొందరు విమర్శిస్తున్నారు. ఏదేమైనప్పటికీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ చట్టం, ఇరు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపు విషయంలో తమ చిత్తశుద్ధిని చాటుకోవాలంటే వెంటనే జనగణన ప్రారంభించాలి.

# వెనిజులాలో మితవాదుల కుట్ర




గత నెలలో జరిగిన వెనిజులా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నికల నిపుణుల పేరుతో ఇచ్చిన నివేదికను మదురో సర్కార్ తిరస్కరించింది. అమెరికా కనుసన్నలలో తమ ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు చేసిన కుట్రగా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. తమ ఎన్నికల కమిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినట్లు విమర్శించింది. ఐరాస బృందం పర్యటన సమయంలో నివేదిక ఎలా తయారు చేయాలి, దానిలో ఏం రాయాలో కూడా అమెరికా అధికారులతో నిరంతరం సంప్రదించినట్లు స్పష్టం చేసింది. మదురో మీద పోటీ చేసి గెలిచినట్లు ప్రకటించుకున్న ఎడ్మండ్ గొంజాలెజ్ ను దేశ అధ్యక్షుడిగా గుర్తించినట్లు అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఉన్నాయి. అమెరికా కనుసన్నలలో నడిచే దేశాలు అది పాడిన పాటనే పాడుతున్నాయి. పాడిందే పాడరా అన్నట్లుగా వెనిజులాలో మానవ హక్కులు లేవన్నది వాటిలో ఒకటి. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ ముందు హాజరై తమ ప్రకటనలను నమోదు చేయటంతో పాటు తమ దగ్గర ఉన్న రికార్డులను సమర్పించారు. కేవలం ఒక్క గొంజాలెజ్ మాత్రమే సుప్రీం కోర్టు ఆదేశాలను ఖాతరు చేయకుండా తన ఆరోపణలను రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలను సమర్పించటంలో విఫలమయ్యాడు. మంగళవారం నాడు ప్రారంభమైన వెనిజులా పార్లమెంటు సమావేశాల్లో ఫాసిస్టు వ్యతిరేక జాతీయ కమిషన్ ఏర్పాటుతో పాటు సైబర్ ఫాసిజం గురించి కూడా చర్చించనుంది. సామాజిక సంస్థల నెట్‌వర్క్ పేరుతో ఉన్న వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కుట్రలు పన్నుతున్నారు. వీటి నియంత్రణ గురించి కూడా పార్లమెంటు చట్టాలను రూపొందించేందుకు తలపెట్టింది. ఈ నెలాఖరులో ప్రభుత్వ కూల్చివేత కుట్రలో భాగంగా హింసాత్మక ఘటనలను సృష్టించేందుకు విదేశీ సంస్థలతో కలసి దేశంలోని మితవాద శక్తులు కుట్ర పన్నినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆ కుట్రలో భాగస్వాములైన వారిని పట్టుకునేందుకు దేశమంతటా గాలింపు చర్యలను చేపట్టింది. స్వచ్ఛంద సంస్థల ముసుగులో ఉన్నవారిని అదుపు చేసేందుకు కూడా పార్లమెంటులో చట్ట సవరణకు తలపెట్టారు. దేశంలో తలెత్తిన పరిస్థితి కారణంగా గతంలో పార్లమెంటు సమావేశాలకు ప్రకటించిన విరామాన్ని కూడా రద్దు చేసి అనేక చట్టాలను ఆమోదించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం తరువాత ఫలితాలు భిన్నంగా వచ్చినపుడు అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి. జనం ఎక్కడికక్కడ జాగరూకులై ప్రభుత్వ వ్యతిరేకులు పన్నుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని మదురో కోరాడు. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు ఒక సాధనంగా ఉన్న ఎక్స్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, వాట్సాప్ సేవల నుంచి వైదొలగాలని దేశ పౌరులను కోరాడు. సైబర్ ఫాసిస్టు శక్తులు జులై 28 నుంచి కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు 25 సంస్థల కార్యకలాపాలను దెబ్బ తీసే దాడులు జరిపాయని, అనేక సేవలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వం ప్రకటించింది.

అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షల కారణంగా ఎగుమతి చేసేందుకు పెద్ద మొత్తంలో చమురు నిల్వలు ఉన్నప్పటికీ వెనిజులా వాటిని విక్రయించలేకపోతున్నది. దీంతో ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులను ఆదుకొనేందుకు సంక్షేమ చర్యలతో ముందుకు పోతున్నది. అన్ని విధాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే అభిప్రాయాన్ని జనంలో కలిగించేందుకు అమెరికా చేస్తున్న కుట్రలను మదురో ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నాడు. ఇప్పుడు కూడా అన్ని అవాంతరాలను ఎదుర్కొంటారని భావిస్తున్నారు.